

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 12-10-2025 పేజీలు: 19


నేడు విశాఖలో

## లోకేష్ పర్యటన



**విశాఖ సిటీ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ మరియు ఆర్టీజీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ఈ రోజు విశాఖపట్నం జిల్లా పర్యటన చేయనున్నారు. (తరువాయి 2వ పేజీలో)

## నేడే ఇండియా-ఆస్ట్రేలియా పోరు

ఏసీఏ - విడిసిఏ స్టేడియం వేదికగా మ్యాచ్

2వ పేజీలో



- మహిళా జట్టుల మధ్య గట్టి పోటీ కి సిద్ధం
- హోరాహోరీ గా సిద్ధమవుతున్న ఇరుజట్లు
- అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉన్న ఆస్ట్రేలియా
- ఆస్ట్రేలియా పై విజయం సాధించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్న భారత్
- ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం
- కట్టుదిట్టమైన పోలీసు బద్రత
- మ్యాచ్ వీక్షించనున్న ఐసీసీ ప్రెసిడెంట్ జైషా, మంత్రి నారా లోకేష్

## సమాచార హక్కు చట్టం ఉన్నా..లేనట్లే!

- అవినీతి అధికారులకు చుట్టంగా మారిన చట్టం
- సమాచారం ఇవ్వడానికి అడ్డదారులు వెతుకుతున్న అధికారులు
- అధికారుల నిర్లక్ష్యపు సమాధానాలు
- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో మితిమీరిన అధికారులు ఆగడాలు
- సమాచారం హక్కు పూర్తిగా చెదలు
- సామాన్యుడు కి దక్కని సమాచారం
- ఏ శాఖ అయిన డొంక తీరే..!




(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

రాజ్యాంగం తర్వాత అంతటి ప్రాముఖ్యత ఆర్టీఐకే దక్కింది. పార్లమెంట్ చేసిన చట్టాల్లో ఇదొక మైలురాయిగా నిలిచిపోయింది. అవినీతి నిర్మూలన, విధుల్లో బాధ్యతా రాహిత్యాన్ని తగ్గించడంతో పాటు పారదర్శకతను పెంపొందించ డం, సుపరిపాలనను అందించడం ఈ చట్టం ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. పంచాయతీ నుంచి ప్రధాని ఆఫీసు దాకా.. తరువాయి 6లో

## శ్రీ విశ్వ లో ఇద్దరు విద్యార్థులు అదృశ్యం..

- పిఎంపాలెం పోలీసులు కేసు నమోదు..
- విద్యార్థుల కోసం పోలీసులు అన్వేషణ




**మధురవాడ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** బోయపాలెం శ్రీ విశ్వ పాఠశాలలో ఇద్దరు విద్యార్ధులు అదృశ్యమయ్యారు. పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్ధులు, అదృశ్యమయ్యారు. (తరువాయి 2వ పేజీలో)



## నగరంలో యాంటీ డ్రగ్ గ్లో థీమ్ పార్క్

- సెంట్రల్ పార్క్ లో రెండు ఎకరాల్లో 3.5 కోట్లతో నిర్మాణం
- నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన కేంద్ర పౌర విమానయక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**విశాఖపట్నం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్:** నగరంలోని వి.ఎం.ఆర్.డి.ఎ సెంట్రల్ పార్క్ లో నూతనంగా నిర్మించ నున్న యువగళం యాంటి డ్రగ్ గ్లో థీమ్ పార్క్ (తరువాయి 2వ పేజీలో)

## ప్రపంచ ప్రమాణాల దినోత్సవానికి నాందిగా వాకథాన్ నిర్వహణ

- ముఖ్య అతిధిగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ



**విశాఖ ఎడ్యుకేషన్,అక్టోబర్ 11 మేజర్ న్యూస్:** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడశాఖ, ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం సహకారంతో శనివారం బీచరోడ్డులో వాకథాన్ను నిర్వహించింది. ఈ సంవత్సరం థీమ్ మెరుగైన ప్రపంచం కోసం మన ఉమ్మడి దార్శనికత-సుస్థిర అభివృద్ధి లక్ష్యం (తరువాయి 2వ పేజీలో)

# నేడు ఇండియా - ఆస్ట్రేలియా పోరు..

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 లో టీమిండియాకు కఠిన పరీక్షలు ఎదురుకానున్నాయి. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన భారత్.. మూడో మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో ఓడింది. అది కూడా గెలిచే స్థితి నుంచి ఓడింది. దాంతో టీమిండియా ఒత్తిడిలో పడింది. ఇకపై భారత్ వరుసగా బలమైన ప్రత్యర్థులతో తలపడనుంది. సెమీస్ చేరాలంటే ఈ మూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు మ్యాచ్‌ల్లో అయినా నెగ్గాల్సి ఉంది. ప్రపంచకప్‌లో భాగంగా ఆదివారం వైజాగ్ వేదికగా టీమిండియా మహిళల జట్టు కీలక పోరుకు సిద్ధమైంది. వైజాగ్ వేదికగా రెండు రోజుల క్రితం జరిగిన పోరులో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా ఓడింది. అయితే ఆ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని ఆస్ట్రేలియాపై గెలవాలనే పట్టుదల మీద హర్మన్ ప్రీత్ కౌర్ సేన ఉంది. అయితే ఆస్ట్రేలియాతో విజయం అంత సులభం కాదు. ఆస్ట్రేలియా వరుస విజయాలతో జోరు మీద ఉంది. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఆదివారం ఈ మ్యాచ్ జరగనుంది. ఆదివారం కావడంతో స్టేడియానికి ఫ్యాన్స్ పోటెత్తే అవకాశం ఉంది. సౌతాఫ్రికాతో జరిగిన పోరుకు స్టేడియం 60 శాతం నిండింది. ఇక ఆదివారం మ్యాచ్ కావడంతో స్టేడియం హౌస్ ఫుల్ కావడం ఖాయం. అయితే దాని కంటే ముఖ్యం ఈ మ్యాచ్‌లో భారత్ నెగ్గడం చాలా అవసరం. ప్రస్తుతం భారత్ 3 మ్యాచ్‌ల్లో 2 విజయాలు ఒక ఓటమితో 4 పాయింట్లతో లీగ్ టేబుల్లో 3వ స్థానంలో కొనసాగుతుంది. సెమీస్ చేరాలంటే ఆస్ట్రేలియాపై తప్పక నెగ్గాలి. ఓడితే మాత్రం మరింత ఒత్తిడిలోకి వెళ్లే అవకాశం ఉంది. తర్వాత అక్టోబర్ 19న ఇంగ్లండ్‌తో.. 22న న్యూజిలాండ్‌తో ఆడాల్సి ఉంటుంది. చివరి మ్యాచ్‌ను అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో ఆడుతుంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియాతో జరిగే పోరులో టీమిండియా తప్పక నెగ్గాల్సి ఉంది. ఓడితే సెమీస్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారతాయి. మిగిలిన 4 మ్యాచ్‌ల్లో భారత్ 3 మ్యాచ్‌ల్లో నెగ్గాల్సి ఉంటుంది. రెండు మ్యాచ్‌ల్లో ఓడి 2 మ్యాచ్‌ల్లో నెగ్గితే అప్పుడు ఇతర జట్ల ఫలితాల మీద ఆధారపడాల్సి ఉంటుంది. అటు ఆస్ట్రేలియా.. ఇటు భారత్ ఇరు జట్లు కూడా తమ ఆఖరి మ్యాచ్‌ల్లో ఒకే విధమైన ప్రదర్శనను చేసింది. అయితే మెరుగైన బౌలింగ్ కారణంగ ఆస్ట్రేలియా విజయాన్ని సాధించగా.. భారత్ ఓడింది. పాకిస్తాన్‌తో జరిగిన పోరులో ఆస్ట్రేలియా ఒక దశలో 115 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే బెత్ మూనీ, అలానా కింగ్ పోరాటంతో ఆస్ట్రేలియా 221 పరుగులు చేసింది. అనంతరం పాకిస్తాన్‌ను ఆలౌట్ చేసి అద్భుత విజయాన్ని అందుకుంది. ఇక భారత్ విషయానికి వస్తే.. సౌతాఫ్రికాతో జరిగిన పోరులో ఒక దశలో భారత్ 102 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే రిచా ఘోష్, స్నేహ్ రాణా పోరాటంతో 251 పరుగులకు చేరుకుంది. అనంతరం సౌతాఫ్రికాను ఒక దశలో 142 పరుగులకే 6 వికెట్లు తీసి కష్టాల్లో పడేసింది. అయితే క్లెర్క్, ట్రయాన్ పోరాటం ముందు తలవంచుకుంది. ముఖ్యంగా క్లెర్క్ హిట్టింగ్‌కు సమాధానమే భారత్ వద్ద లేకుండా పోయింది. చివరకు ఓటమి పక్షాన నిలిచింది. అయితే ఆస్ట్రేలియాతో జరిగే పోరులో భారత్ ఇటువంటి తప్పులు చేయరాదు. చేస్తే మాత్రం మరో ఓటమి ఖాయం. అదే జరిగితే సెమీస్ ఆశలు క్లిష్టంగా మారతాయి. మ్యాచ్ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆరంభం కానుంది. ఇదిలా ఉండగా విశాఖ లో ఇప్పటి వరకు పురుషుల ప్రపంచ కప్ మ్యాచ్ లు నిర్వహించింది. తోలి సారి మహీళ ప్రపంచ కప్ మ్యాచ్లను నిర్వహిస్తున్నారు. ఎసిఎ- విడిసిఎ 5 మ్యాచ్లను నిర్విహిస్తున్నారు. ఆదివారం నిర్వహించే మ్యాచ్ కు ముఖ్య అతిది ఐఐసి ఛైర్మన్ జై షా, ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వస్తున్నారు. ఎసిఎ- విడిసి గ్రౌండ్లో ఒక స్టాండుకు భారత మహిళ మాజి కెప్టెన్ మిధాలి రాజ్ పేరును,ఒక గేటు కు మహిళ వికెట్ కీప్ రావి కల్పన పేరు మీదగా ఏర్పాటు చేయనున్నారు.

# ప్రపంచ ప్రమాణాల దినోత్సవానికి నాందిగా వాకథాన్ నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

17 అమలు మార్గాలను బలోపేతం చేయడానికి మరియు సుస్థిర అభివృద్ధి కోసం ప్రపంచ భాగస్వామ్యాన్ని పునరుత్తేజితం చేయడానికి గ్లోబల్ పార్టనర్షిప్ లక్ష్యాలు తో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పరిశ్రమల ప్రతినిధులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, విద్యార్థులు మరియు పారిశ్రామికవేత్తలు దాదాపు 700 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ముఖ్య అతిథిగా విచ్చేసారు. దైనందిన జీవితంలో మరియు వాణిజ్యపరమైన ఉపయోగానికి బి ఐ ఎస్ ప్రమాణాల ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా వివరించారు. హెల్మెట్, హాల్మార్క్ బంగారు ఆభరణాలు, సి ఆర్ ఎస్ మార్క్ ఉన్న ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై తప్పనిసరి అయిన బి ఆర్ 2 ప్రమాణాలను ఉపయోగించాలని ఆయన తన ప్రసంగంలో వివరించారు. నాణ్యత మరియు ప్రమాణాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి బి ఐ ఎస్ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ నిర్మాణ సామగ్రిలో ప్రమాణాల ఆవశ్యకత తెలియజేశారు. అలాగే సి ఆర్ ఎస్ మార్క్ ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించడాన్ని ప్రోత్సహించారు. ప్రారంభోపన్యాసంలో విజయవాడ కేంద్రం హెడ్- డైరెక్టర్, సైంటిస్ట్ ప్రేమ్ సజని పట్నాలా, జాయింట్ డైరెక్టర పెద్దసంఖ్యలో ఏయూ విద్యార్థులు, ఆచార్యులు, బిఐఎస్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విశాఖలో లోకేష్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి లోకేష్ విశాఖలో పలు కార్యక్రమాల్లో పాల్గొనున్నారు.ఉదయం 7.30గంటలకు హైదరాబాద్,జూబ్లీ హిల్స్ నీవాసం నుండి బై రోడ్ లో 7.50 బేగంపేట విమానాశ్రయంనకు చేరుకుంటారు. 8 గంటలకు విమానంలో బయలుదేరి 9.00 విశాఖపట్నం విమానాశ్రయంకు చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు ద్వారా 9.50గం.లకు మధురవాడ ఐటీ సెజ్, హిల్స్-3 కు చేరుకుంటారు.10.00 నుండి 12.00 వరకు సిఫి డేటా సెంటర్ల ప్రారంభం చేస్తారు. అక్కడ నుండి రోడ్ మార్గంలో మధ్యాహ్నం 12.30 విశాఖపట్నంలో ఉన్న రామ్ నగర్, ఎన్టీఆర్ భవన్ కు చేరుకుని 12.30 నుండి 02.30 వరకుకార్యకర్తలతో సమవేశం.2.50 గం.లకు పి ఎం పాలెం ఎడిఎ - విడిసిఎ క్రికెట్ స్టేడియం వెళ్ళి మధ్యాహ్నం 03.00 నుండి 11.00 వరకు అంతర్జాతీయ మహిళా క్రికెట్ తిలకిస్తారు. రాత్రి 11.40 గం. లకు విశాఖ విమానాశ్రయం చేరుకొని విజయవాడ వెళ్తారు.

# శ్రీ అనంతపద్మనాభుని పవిత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలి

## - ఈవో. పి ఎల్ ఎన్ రాజు వెల్లడి



**పద్మనాభం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఈనెల 16 నుంచి 19 వరకు నిర్వహించనున్న శ్రీ అనంత పద్మనాభని పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు తమ వంతు సహకరించాలని స్థానిక దేవస్థానం ఈవో పి ఎల్ ఎన్ రాజు కోరారు. శనివారం ఉదయం స్థానిక కుంతి మాధవస్వామి ఆలయం ఆవరణలో పవిత్రోత్సవాలు నిర్వహణపై ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు భక్తుల ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆలయ సాంప్రదాయం ప్రకారం గా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ ఉత్సవాల నిర్వహణకు దాతలు ధన వస్తు రూ పేనా. తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, గ్రామ సర్పంచ్ తాలాడ పాపా పద్దు, కృష్ణాపురం ఎంపీటీసీ. కంటుబోతు లక్ష్మీ నాయుడు ఉత్సవ కమిటీ సభ్యులు, ఎం సన్నీ బాబు ఆర్ సన్యాసిరావు టీ పైడిరాజు,బి సన్యాసినాయుడు,వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వ లో ఇద్దరు విద్యార్థులు అదృశ్యం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటన పై శ్రీ విశ్వ స్కూల్ యాజమాన్యం పిఎం పాలెం స్టేషన్లో ఫిర్యాదు చేసారు. యాజమాన్యం పిర్యాదుతో వెంటనే స్పందించిన పీఎంపాలెం పోలీసులు దర్యాప్తు ప్రారంభిం చారు. ఎస్ ఐ సునీత ఆధ్వర్యంలో గాలింపు ప్రారంభించారు. విద్యార్థులు అదృశ్యం పై ఎస్ సునీత మాట్లాడుతూ శుక్రవారం రాత్రి, శనివారం తెల్లవారు జామున ఇద్దరు పిల్లలు శ్రీ విశ్వ పాఠశాల బోయపాలెం బ్రాంచ్ నుండి అదృష్యమైనట్లు పాఠశాల యాజమాన్యం పిర్యాదు చేసారని అన్నారు. వెంటనే సీఐ బాలకృష్ణ ఆదేశాలతో దర్యాప్తు ప్రారంభించామని అన్నారు. పాఠశాలలో సహచర విద్యార్థులు, మరియు యాజమాన్యం వద్ద నుండి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నామని ఆమె అన్నారు. ఇద్దరు విద్యార్థులు ఎర్ర నవీన్ (18) కృష్ణ చైతన్య (14)అనే ఇద్దరు విద్యార్డులు అదృశ్యమయ్యారు. విద్యార్థులు ఇద్దరు విజయనగరం జిల్లాకు చెందిన రాజాం, జామి మండలాలకు చెందిన వారిగా గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసి బస్ స్టేషన్లో, మరియు రైల్వేస్టేషన్ లో సీసీ ఫుటేజ్ వివరాలు బోయపాలెం, పరదేశీపాలెం తదితర ప్రాంతాలలో పరిశీలిస్తున్నామని ఎస్ ఐ సునీత తెలిపారు.

# నగరంలో యాంటీ డ్రగ్ గ్లో థీమ్ పార్క్

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణ పనులను వర్చువల్ విధానంలో కేంద్ర పౌర విమానయక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. శనివారం ఉదయం వి ఏం ఆర్ డి ఏ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ యువ శక్తి అత్యంత ముఖ్యమైన వనరులని, అలాంటి యువత పెడత్రోవ పట్టకుండా ఉండాలన్నారు. ఇందుకోసం వి ఏం ఆర్ డి ఏ ఆధ్వర్యంలో వినూత్న ఆలోచనలతో రెండు ఎకరాల విస్తీర్ణంలో 3.5 కోట్ల తో యువగళం యాంటి డ్రగ్ గ్లో థీమ్ పార్క్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. విశాఖకి మనోహరంగా నిలవనున్న ఈ ప్రపంచ స్థాయి పార్కు ను నెలకొల్పటానికి ప్రేరణ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలు కార్యరూపం లోకి తీసుకువస్తున్న విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కి, అధికారులకు అభినందనలు చెప్పారు. అలానే ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అనుకున్న సమయంలో పార్క్ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈ పార్క్ నిర్మాణంలో ప్రజలు, యువత సలహాలు తీసుకొని, ముందుకు వెళ్లాలని సూచించారు. అలానే భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి అయ్యే సమయానికి జాతీయ రహదారికి అనుసంధానించే విధంగా బృహత్ ప్రణాళిక రహదారులు నిర్మాణం చేపట్టి, పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్న వి ఏం ఆర్ డి ఏ కి కి కృతజ్ఞతలు తెలిపారు. డ్రగ్స్ రహిత విశాఖగా తీర్చిదిద్దేందుకు తనవంతు గా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు. చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మొదటిసారిగా డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను తెలియజేయటంతో పాటు యువత లో చైతన్యం కలిగించేలా ఈ యాంటీ డ్రగ్ పార్క్ ను అందుబాటులోకి తీసుకువస్తునామన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యక్షంగా చూసిన పలు సంఘటనల కారణంగా ఆయన డ్రగ్స్ వద్దు బ్రో అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందని తెలిపారు. నారా లోకేష్ వినూత్న ఆలోచన ను ప్రేరణగా తీసుకొని, విశాఖ సెంట్రల్ పార్క్ ఆవరణ లో ఈ యువగళం యాంటీ డ్రగ్ గ్లో థీమ్ పార్క్ ను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. దక్షణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఈ తరహా పార్క్ నిర్మాణం అవసరమని, యువతిని సన్మార్గంలో నడిపించేలా పార్క్ ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్, జాయింట్ కమిషనర్ కె రమేశ్ , కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, ముఖ్య ప్రణాళిక అధికారి శిల్ప, డి ఎఫ్ ఒ సుజాత శివాని పాల్గొన్నారు.

# నర్సులను తప్పు దోవ పట్టిస్తే ఊరుకోం...!

## ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగా భవాని హెచ్చరిక

**విశాఖపట్నం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ అస్పత్రుల్లో పని చేస్తున్న నర్సుల సమస్య లు పరిష్కరిస్తామంటూ కొందరు నర్సులు చేస్తున్న హడావుడి వెంటనే మానుకోవాలని ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగా భవాని హితవు పలికారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన వారు యిప్పుడు మళ్ళీ తప్పు దోవ పట్టించే రీతిలో వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఆరేళ్ళ సుధీర్ఘ విరామం తర్వాత ఏపీ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ సంఘానికి 2024 అక్టోబర్ నెలలో గవర్నమెంట్ అపాయింట్ చేసినటువంటి ఎలక్షన్ అధికారుల సమక్షంలో 13 జిల్లాలకు మరియు స్టేట్ బాడీ కూడా ఎలక్షన్స్ జరిగాయని వెల్లడించారు. ఏపీ గవర్నమెంట్ నర్సెస్ స్టేట్ ప్రెసిడెంట్ రాధమ్మ, జనరల్ సెక్రెటరీ కోటమ్మ ఆధ్వర్యంలో 13 జిల్లాల నర్సుల సమస్యలను వారు చాలా కష్టపడి అన్ని జిల్లాల లీడర్ల సహాయ సహకారాలతో ఈ యొక్క కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. ఇటీవల కొందరు ప్రభుత్వ నర్సులు ఏకంగా వైద్య మంత్రినే కలసి తామే నర్సుల సంఘం ప్రతినిధులు గా చెప్పు కొని నర్సింగ్ సభ్యులను మభ్య పెట్టి తమ ప్రాభవం చూపుకోడానికి ప్రయత్నం చేయడం దారుణంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి తప్పుడు సంకేతాలతో సభ్యులను మభ్య పెట్టడం సరికాదన్నారు. స్టేట్ ప్రెసిడెంట్ రాధమ్మ, జనరల్ సెక్రటరీ కోటమ్మ, విశాఖపట్నం జిల్లా సెక్రటరీ జీవీఎస్ వరలక్ష్మి , కోసాధికారి వంశీ, ఉపాధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. ఇందిర, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎస్సీ గౌరీ, మెహర్ శాంతి, లిల్లీ, వినీల, పద్మజ తదితరులంతా ఓడిన సభ్యులు చేస్తున్న హడావుడి ని ఖండించారు. భవిష్యత్ లో సభ్యులను గందరగోళం లో పడేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ఈనెల 24 నుంచి సెంటనరీ పురుషుల క్రికెట్ పోటీలు

**- మహిళల కబడ్డీ ఇంటర్ కాలిజియట్ పోటీలను ప్రారంభించిన వీసీ ఆచార్య జి పి రాజ శేఖర్**




**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిదాలయం వేదికగా ఈనెల 24 నుంచి ఏయూ సెంటనరీ పురుషుల క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి. రాజ శేఖర్ వెల్లడించారు. శనివారం ఏయూ వ్యాయామ విద్యా విభాగం జిమ్మాజియంలో మహిళల ఇంటర్ కాలిజియట్ కబడ్డీ పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్లన ఉత్సాహంతో పాటు స్నేహ భావం కలుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య . కె. రాంబాబు మాట్లాడుతూ వివిధ ఎఫిలియేషన్ కళాశాలల క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ఈ ఏడాది క్రీడాకారుల డి.ఎ కూడా పెంచామన్నారు. వర్సిటి నుంచి క్రీడల్లో పాలోని మంచి ప్రతిభ సాదించి వర్సిటికి మంచి పేరుతీసుకు రావాలన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యు కేషన్ ఆచార్య ఎస్ విజయమోహన్, వ్యాయామ విద్యావిభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టీ షారోన్ రాజు, గాయత్రి ఇంజనీరింగ్ కళాశాల పీడీ ఎన్ఎం గౌరీ, ఐఐపిఈ స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సెంట్ ఏన్స్ పీడీ సంధ్య, ఫ్యాకల్టీ డాక్టర్ దిలీప్ కుమార్, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పాత పందేశీపాలెం వంతెన సమస్యను పరిష్కరించండి

**- వంతెన పైనుండి ప్రవహిస్తున్న మారికవలస రొయ్యల కంపెనీ వ్యర్థాల మురుగు నీరు**

**- రహదారిలో నిలిచిపోయిన స్థానిక గ్రామాల రాకపోకలు**





**మధురవాడ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం వ్యాప్తంగా శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా పరదేశిపాలెం జాతీయ రహదారి నుండి పాతపరదేశీపాలెం వెళ్లే దారిలో ఉన్న వంతెన పైనుండి శనివారం తెల్లవారు నదీ ప్రవాహంలా నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రధానంగా కొండపేట నూతన కాలనీ, పాత పరదేశీపాలెం, కే నగరంపాలెం ప్రజలకు రాక పోకలు బందయ్యాయి. మరింత వర్షాలు పడి ఎవరికైనా విపత్కర పరిస్థితులలో వెళ్లేందుకు వీలు కూడా ఆ రహదారిలో లేని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్, జోన్ 1 కమీషనర్ అయ్యప్ప నాయుడు,జోన్ 2 కమీషనర్ కే కనకమహాలక్ష్మి, తహసీల్దార్ లు ఆ వంతెన ను పరిశీలించారు. నూతన వంతెన నిర్మాణానికి జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్ ఆదేశాలు జారీ చేసారు. కమీషనర్ ఆదేశించిన వంతెన నిర్మాణానికి ఇప్పటికీ ఎటువంటి ప్రణాళిక రూపొందించలేదు. ఏళ్ళు గడుస్తున్నాయి, ప్రభుత్వాలు మారుతున్నాయి, అధికారులు వస్తున్నారు పరిశీలిస్తున్నారు, ఆదేశిస్తున్నారే తప్ప వంతెన నిర్మాణం జరగటం లేదు, మా గ్రామాల సమస్యలు పరిష్కారం కావటంలేదు అని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా ఈ గెడ్డలోకి మారికవలస వద్ద ఉన్న రొయ్యల కంపెనీలు, కంపెనీ వ్యర్థాలు వదిలేయటంతో భారీగా గెడ్డ వస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రొయ్యల కంపెనీ వారు వ్యర్థాలు, మురుగునీరు వదిలే సమయంలో వచ్చే నీరు భయంకరమైన దుర్వాసన వస్తుందని తెలిపారు. ఆ దుర్వాసన వల్ల గెడ్డ పరివాహక నివాసితులు అనారోగ్యాలు పాలవుతున్నారని తెలిపారు. ఈ గెడ్డ వచ్చే సమయంలో వంతెనపై అత్యవసర పరిస్థితిలో దాటేవారు కొట్టుకు పోయి ప్రమాదాలకు గురయ్యి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్న ఓట్లు కొరకు, వచ్చే నాయకులు కానీ, అధికారులు కానీ ఈ వంతెన సమస్య పరిష్కారం చూపించటం లేదని అన్నారు. మరో ప్రత్యామ్నాయంగా ఉన్న కొండపేట నూతన కాలనీ నుంచి డంపింగ్ యార్డ్ రహదారిలో వెళ్లాలంటే ఆ రహదారి మట్టి రహదారి కావటం కొండపై నుంచి వరద నీరు ఉధ్రుతంగా వస్తుందని దాంతో రహదారి మొత్తం భయానకంగా తయారయ్యిందని తెలిపారు. అధికారులు, నాయకులు వంతెన రహదారిపై ప్రయానించే స్థానిక గ్రామ ప్రజలు సమస్యను గుర్తించి వంతెన సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# విదేశీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలి

- **నూతన లక్ష్యాలతో ముందుకు సాగాలి**
- **పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి**
- **శతాబ్ది ఉత్సవాల సలహా కమిటీ సమావేశం**



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 11, మేజర్ న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రతా బాగ్చి అన్నారు. శనివారం ఏయూ పాలకమండలి సమావేశం మందిరంలో నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల నిర్వహణ సలహా కమిటీ సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విదేశాల్లో పనిచేసి ఆచార్యులను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఆహ్వానించాలని, వారితో ప్రత్యేక ప్రసంగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని, కరికలంలో అవసరమైన మార్పులు చేయాలని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగం సాదించే విధంగా ఏయూ విద్యార్థులు సన్నద్ధం చేయాలని సూచించారు. పూర్వ విద్యార్థుల సహకారం స్వీకరిస్తూ శతాబ్ది సంవత్సరంలో విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో ఆధునికరించడం, అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిర్దేశించుకోవాలని సూచించారు. అదేవిధంగా రీసెర్చ్ రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశోధనలు జరిపి విదంగా ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల సమయంలో నూతన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, సవాళ్ల అధిగమిస్తూ ముందుకు సాగాలని సభ్యులకు సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ఆచార్య టి.పి రాజశేఖర్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను సభ్యులకు వివరించారు. క్లస్టర్ విభాగాలుగా నిర్వహించే కార్యక్రమాలకు సంబందించిన వివరాలను త్వరలో విడుదల చేస్తామని చెప్పారు. ప్రత్యేకంగా శతాబ్ది ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని పైలాన్ నిర్మాణం, క్రీడా కార్యక్రమాలు, కల్చరల్ ఫెస్ట్, విదేశీ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న సెంటినరీ పీహెచ్డీ పోస్టుడాక్ స్కాలర్షిప్ ను పథకాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విదేశాల్లో సైతం పూర్వ విద్యార్థులతో కలిసి శతాబ్ది కార్యక్రమాలు నిర్వహించే విదంగా ప్రణాళిక చెయ్యాలని సూచించారు. బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో ఒక ప్రత్యేక భవనం నిర్మించే విధంగా నిధులు సమీకరించాలని పూర్వ ఉపకులపతి ఆచార్య బీలా సత్యనారాయణ సూచించారు. విశ్వవిద్యాలయంలో నెట్ జీరో వేస్ట్ మేనేజ్మెంట్ వ్యవస్థను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వ్యర్థాల నుంచి ఇంధన ఉత్పత్తి చేసే దిశగా కృషి చేయాలని ఐఐపీఈ పూర్వ సంచాలకులు ఆచార్య వి ఎస్ ఆర్ కె ప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ కె.వి.వి రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా ఇంజనీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఆచార్య పి.ఎస్ అవధాని తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

**- జాయింట్ కలెక్టర్ కే మయూర్ అశోక్**



**విశాఖ సిటీ ,అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2025-26లో ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలనీ ఆయన అదేశించారు. ఈ సీజన్‌లో జిల్లాలో మొత్తం 40 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 10,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం చేసుకున్నట్లు వెల్లడించారు. ధాన్యానికి కనీస మద్దతు ధరను సాధారణ రకం క్వింటాకు 2,369, ఎ గ్రేడ్ క్వింటాకు 2,389గా నిర్ణయించినట్లు తెలిపారు. ఇది గత సంవత్సరం కంటే 69 ఎక్కువగా ఉందని ఆయన వివరించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా టోల్‌ఫ్రీ నంబర్ 1967 కు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సంప్రదించవచ్చని, అదనంగా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 7702003581 ఏర్పాటు చేసినట్లు జెసి తెలిపారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 యేళ్ళు

**ఎన్ వి పి లా కళాశాల ఆవరణలో శతాబ్ది ఉత్సవాలు**



**మధురవాడ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరములు అయిన సందర్భంగా మధురవాడ మిధిలాపురి శాఖ ఆధ్వర్యంలో శత జయంతి ఉత్సవం శనివారం ఎన్.వి.పి లా కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.ఎస్.ఎస్ సర్ కార్యవాహ (ఆర్.ఎస్.ఎస్ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ) దత్తాత్రేయ హెూసబలే ముఖ్యవక్త గా పాల్గొన్నారు. వ్యక్తినిర్మాణం ద్వారా జాతి నిర్మాణం దేశ నిర్మాణం అనే లక్ష్యంతో ప్రారంభించబడి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1) కుటుంబ ప్రబోధన, 2) సామాజిక సమరసత, 3) పర్యావరణ పరిరక్షణ, 4) స్వదేశీ జీవన విధానం, 5) పౌర విధులు అనే ఐదు అంశాలను తీసుకొని "పంచ పరివర్తన" కార్యక్రమాలను అమలు చేసి దేశాభివృద్ధికి, సమాజాభివృద్ధికి పనిచేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 164 మంది గణవేష్ ధరించి స్వయం సేవకులు వ్యాయామాలు, యోగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి అల్వార్ దాస్ విద్యాసంస్థల అధినేత సుంకర రవీంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ఎస్ఎస్ చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఉత్తమ విలువలకు ఆర్ఎస్ఎస్ ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశాఖ మహా నగర సంఘచాలక్ ప్రముఖ న్యాయవాది పి.వి.నారాయణరావు, మధురవాడ నగరసంఘ చాలక్ విళ్ళ చక్రధర్ రావు, ప్రాంత ప్రచారక్ ఆదిత్య, సహ ప్రాంత ప్రచారక్ జనార్ధన్, ప్రాంత సహసేవా ప్రముఖ్ డాక్టర్ తిరుపతి రావు, విశాఖ విభాగ్ ప్రచారక్ వెంకటరమణ, విశాఖ మహానగర్ ప్రచారక్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి



**ఆరిలోవ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి శివాలయం వద్ద జనసేన నాయకుడు దూళి రఘు ఆధ్వర్యంలో శ్రీ దుర్గదేవి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి అనుపు సందర్భంగా విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. మర్యాదపూర్వకంగా ధూళి రఘు ఎమ్మెల్యే ను శాలువ కప్పి సత్కరించారు. తూర్పు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, ప్రజలు సుఖ సంతోషాలతో తో ఉండాలని, తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చెందాలని వేడుకొన్నారు. ప్రతి ఏడాది అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ధూళి రఘు ను అభినందించారు. ఆయనతోపాటు వార్డు అధ్యక్షులు గాడి సత్యం, టీడీపీ పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు,జనసేన నాయకులు రావిపల్లి రవితేజ, స్థానిక నాయకులు మహిళలు పాల్గొన్నారు.




## విశాఖ అరకు ప్రధాన రహదారిపై గోతులు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



**లక్కవరపుకోట అక్టోబర్ 11 (మేజర్ న్యూస్) :** మండలంలోని విశాఖ అరకు ప్రధాన రహదారిపై ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల గోతులు దర్శనమిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ఇటువంటి గోతులు పడడం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. గోల్డ్ స్టార్ జంక్షన్ పెట్రోల్ బంకు వద్ద గంగుపూడి గాంధీనగర్ కొత్త హైవే బ్రిడ్జి క్రింద రోడ్డు పాడైపోయి గోతులు దర్శనమిస్తున్నా ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోవడంలేదని వాహనదారుల ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ గోతులను ప్రయాణికులు ఇబ్బందులు తొలగించవలసిందిగా కోరుతున్నారు.

## పినపెంకి-ఆకులకట్ట రోడ్డుకు శంకుస్థాపన

### - రూ.2.9 కోట్ల నిధులతో రోడ్డు పనులు ప్రారంభం





**బాడంగి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** మండలంలోని పినపెంకి-ఆకులకట్ట రహదారి పనులకు శాసనసభ్యులు బేబీనాయన మరియు బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఎస్.ఏ.ఎస్.సి.ఐ నిధుల నుండి రూ.2.9 కోట్లు మంజూరైన ఈ ప్రాజెక్ట్ పనులు త్వరలో ప్రారంభమవనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని వృథా చేసినప్పటికీ శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామాన్ని ప్రధాన రహదారులతో అనుసంధానం చేసే దిశగా కృషి చేస్తానని చెప్పారు. బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు రహదారులు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు బుడా చైర్మన్‌లు గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండల అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, బాడంగి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు,పాల్తేరు పిఏసిఎస్ చైర్మెన్ మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ్ నాయుడు, సర్పంచ్,యు. సత్యనారాయణ కె.రమేష్, ఎల్.ఈశ్వరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆర్&బీ అధికారులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నాం

### - సిఐ వెంకటరావు



**నెల్లిమర్ల, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నూతన మద్య విధానం అమలు లోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నాణ్యమైన మద్యాన్ని అందిస్తుందని సిఐ వెంకటరావు వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాణ్యమైన మద్యాన్ని అందించడానికి స్టేషన్ పరిధిలో మద్యం షాపులలో తరచూ తనిఖీలు నిర్వహించి పరీక్షలు చేపట్టి రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖ ఎక్సైజ్ లెబొరేటరీకి పంపిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా సెప్టెంబరు నుంచి అక్టోబర్ వరకూ నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించామని దీనిబట్టి ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్న మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్లు వెల్లడైందని చెప్పారు. వినియోగదారులు మద్యం నాణ్యతకు సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 14405 ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పట్టణంలో చోరీ..

## కళ్ళముందే తప్పించుకున్న నిందుతుడు



**చీపురుపల్లి అక్టోబర్ 11 మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆంజనేయపురం శివారు గల మదర్ థెరిస్సా స్కూలు సమీపంలో శుక్రవారం రాత్రి పాఠశాల ఉపాధ్యాయుని ఇంటిలో చోరీ జరిగింది. దొంగ ఇంటిలో ఉండగా ఇంటి యజమాని, కుటుంబ సభ్యులు చేరుకొని బంధించే ప్రయత్నం చేసినా కళ్ళముందే దొంగ త్రుటిలో తప్పించుకున్నాడు. బాధితుడు వొమ్మి సురేష్ దంపతుల, వొమ్మి రమేష్ కథనం మేరకు బంధువుల ఇంటిలో పెళ్లి నిమిత్తం శుక్రవారం ఉదయం రాజాం పట్టణంలోని డోలపేటలో జరిగిన వివాహ కార్యక్రమానికి వెళ్లారు. అనంతరం రాత్రి ఒంటిగంట సమయంలో ఇంటికి చేరుకొని లోపలికి ప్రవేశించే సమయానికి ఇంటిలో దోపిడీ జరుగుతున్న సంఘటనను వారు గమనించినట్టు చెప్పారు. ఇంటి ప్రక్క భాగము నుండి కిటికీలను తొలగించి ఇంటిలోకి చొరబడి సుమారు పది తులాల బంగారం, రూ. 2.5 లక్షల నగదు, కేజీన్నర వెండి వస్తువులను దొంగలించినట్టు గుర్తించారు. ఇంటి యజమాని వొమ్మి సురేష్ అప్రమత్తమై చుట్టుపక్కల ప్రాంతాల వారికి సమాచారం అందించి దోపిడీకి పాల్పడిన వారిని పట్టుకోవడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ ఘటనలో దోపిడీకి పాల్పడిన వ్యక్తి చెప్పులు, దొంగతనంకు ఉపయోగించే పరికరాలు అక్కడే విడిచి వెళ్లిపోయాడని బాధితులు వివరించారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందజేయడంతో ఎస్ ఐ ఎల్ దామోదర రావు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అప్రమత్తమయ్యారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ను రప్పించి చోరీ జరిగిన ప్రాంతంలో ఆధారాలు సేకరించారు. తన కుమార్తె వివాహం కోసం దాచి ఉంచిన బంగారం, వెండి వస్తువులు, నగదు దుండగులు దోచుకెళ్లారంటూ బాధితుడు సురేష్ వాపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు చీపురుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాల్య వివాహాలుపై ప్రజల్లో చైతన్యం రావాలి



**బొబ్బిలి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బొబ్బిలి లో ఎన్జీవో హోం కార్యాలయంలో బాలికలు, అమ్మాయిలతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి మాట్లాడుతూ ఈనాడు దేశంలో, రాష్ట్రంలో బాలికలు విద్యను అభ్యసించడం లో మెరుగుదల ఉన్నప్పటికీ 10 వతరగతిలోనే ఎక్కువ మంది బాలికలు పై చదువులకు వెళ్ళకుండా సాగిపోతున్నాయి,ఇది బాలికా విద్యకు ఆటంకమైనదిగా ఉన్నదన్నారు. లింగ వివక్షత, అక్షరాస్యత, అసమానతలు, లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఐక్యరాజ్యసమితి కూడా హెచ్చరించిందన్నారు. ప్రధానంగా అన్ని రంగాలలో మహిళల సాధికారత ఉంటే బాలికల స్థితిగతులు బాగుంటాయని అన్నారు.బాల్య వివాహాలు నేటి సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. వీటన్నింటినీ ఎదుర్కోవడంలో బాలికలు, మహిళలు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, శిరీష్, శివ, రవి విద్యార్థినులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వ అభివృద్ధికి బహిరంగ చర్చకి సిద్ధమా

### - వైకాపా నాయకులకు జనసేన నాయకుల సవాలు




**పూసపాటిరేగ, అక్టోబర్11, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనకు కూటమి ప్రభుత్వంలో ఏడాదిన్నర కాలంలో జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేపట్టే అభివృద్ధి పై వైకాపా నాయకులు సిద్ధమా అని జనసేన నాయకులు సవాల్ విసిరారు. భోగాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు జనసేన నాయకుడు కోట్ల రఘు డెంకాడ ఎంపీపీ వాసుదేవరావు, ఏఎంసి వైస్ చైర్మన్ బాసి దుర్గ, పతివాడ శ్రీనివాసరావు, బాల అప్పలరాజు, జమరాజు లతో కలిసి విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బడ్డు కొండ అప్పలనాయుడు వైకాపా నాయకులే జనసేనలో చాలామంది అవుతున్నారని వారు తర్వాత తమ వెంటే ఉంటారన్న బడ్డుకొండ వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తు న్నట్లు జనసేన నాయకులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సమావేశంలో కోట్ల రఘు మాట్లాడుతూ గత వైకాపా ఐదేళ్ల పాలనలో అభి వృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కూటమి ప్రభుత్వంలో ఏడాదిన్నర పాలనలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి హయాంలో బిల్మార్లు నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న విషయాన్ని రఘు విలేకరులకు వివరించారు. గత వైకాపాలనకు, ప్రస్తుతం జనసేన ఎమ్మెల్యే లోకో నాగ మాధవి హయాంలో జరుగుతున్న అభివృద్ధి విషయంలో బహిరంగ చర్చకు వైకాపా నాయకులు సిద్ధమా అంటూ కోట్ల సవాల్ విసిరారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వైకాపా నాయకులకు తమ కూట మికి రెఫరండంగా భావిస్తున్నట్లు రఘు స్పష్టం చేశారు. ఎంపీపీ వాసుదేవ రావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా ఉండి ఆస్తుల సంపాదనే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదంటూ విమర్శించారు. నియోజకవర్గంలో ఉన్న కొంతమంది కూటమి నాయకులను మభ్యపెట్టి కూటమిని విచ్చిన్నం చేసే ప్రయత్నం చేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని వాసుదేవరావు వైకాపా నాయకులకు హెచ్చరించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అహర్ని శలు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారే తప్ప తన ఆస్తుల సంపాదన కోసం ఏమాత్రం ఎంత మాత్రం తాపత్రయ పడలేదన్నారు. మరో జనసేన నాయకుడు పతివాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ బడ్డుకొండ గత కాంగ్రెస్ హయాంలో జడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో పేరుకే చైర్మన్‌గా ఉన్న బడ్డు కొండ ఆ సమయంలో ఏ పదవిలేని చిన్న శ్రీను జిల్లా పరిషత్తును శాసించలేదా అని ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బడ్డుకొండ అధికా రాన్ని అడ్డం పెట్టుకొని అతని కుమారుడు అధికారులపై జులుం ప్రదర్శించడం వాస్తవం కాదా అని పతివాడ ప్రశ్నించారు. ఈ విలేకరుల సమా వేశంలో నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.




## ప్రచార రథం ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం



శ్రీకాకుళం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్: జాతీయ ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా సమీద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి /ఎయిడ్స్ పై ప్రచార రథం అలాగే ఐఇసి పత్రాల ద్వారా మాకవరపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాకవరపాలెం కాంప్లెక్స్, తామరం, రాచపెల్లి, కొండ్లగరం, గ్రామాలలో డిజిటల్ స్క్రీన్ ప్లే ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ వ్యాధి అనేది మానవ శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని హరించి వేస్తుందని తద్వారా వ్యక్తి ఆరోగ్యాన్ని క్షీణించి వేస్తుందని ప్రతి ఒక్కరు కూడా హెచ్ఐవి పై అవగాహన పెంచుకొని ఈ వ్యాధి భారీ న పడకుండా ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు ఎవరికైనా రక్త పరీక్షలో హెచ్ఐవి పాజిటివ్ గుర్తించిన ఎడల ఎటువంటి సందేహం పడకుండా జిల్లా ఆరోగ్య కేంద్రాల్లో ఏ ఆర్ టి సెంటర్ ద్వారా మెరుగైన మందులను పొందవచ్చునని తద్వారా వ్యక్తి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుకోవచ్చునని తెలిపారు అంతేకాకుండా రోగులకు కౌన్సిలర్ తగినన్ని ఆరోగ్య సలహాలు కూడా అందించబడతాయన్నారుకార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మరియు యాక్సెప్ట్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ అనకాపల్లి ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్. గోవింద్, ఓ ఆర్ డబ్ల్యూ డి నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సందేశాత్మక కవితలు, సమాజానికి ఉపయోగకరం

**- అలరించిన కవిత గానాలు**




శ్రీకాకుళం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్: సందేశాత్మక కవితలు, సమాజానికి ఎంతో ఉపయోగకరమని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ లయన్ పొన్నాడ. రవి కుమార్ అన్నారు. స్థానిక కేంద్ర గ్రంధాలయంలో, యువ రచయితల వేదిక నెలవారి సమావేశం, అధ్యక్షురాలు తంగి.ఎర్రమ్మ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఇందులో భాగముగా జిల్లా స్థాయి పద్య కవితల పోటీలలో ప్రథమ బహుమతి బొంతు.సూర్యనారాయణ, ద్వితీయ బహుమతి బోకర.శ్రీనివాసరావు, తృతీయ బహుమతి రోణంకి.విశ్వేశ్వరరావు, కన్సులేషన్ బహుమతులుగా రెడ్డి. పద్మావతి, కుప్పిలి వెంకటరమణలకు లభించాయని, వారికి ముఖ్య అతిథి పొన్నాడ రవికుమార్, పిలకా.శాంతమ్మ (విశ్రాంత అధ్యాపకులు), డి.పార్వతీశం చేతులమీదుగా బహుమతులు ఇవ్వడం జరిగిందని రచయితలబృందం తెలిపారు. తెలుగు భాషాభివృద్ధిపై కవిత గానంలో ఋష్యశృంగు ఢిల్లేశ్వరరావు, ఆర్.విశ్వేశ్వరరావు, ఆర్.పద్మావతి, జి.గోపాలకృష్ణ కె.జనార్ధన్ రావు, డి.పార్వతీశం, డి.ఈశ్వరరావు వారి కవితలను వినిపించి అలరించారు. ఈ సందర్భంగా అతిథి లయన్ పొన్నాడ. రవికుమార్ మాట్లాడుతూ యువ రచయితలకు వేదికగా నిలిచి, తెలుగు బాషా సంస్కృతిపై మక్కువను, విలువలను పెంచే విధంగా, బావిపౌరులకు అవకాశాలను అందిస్తే, శ్రీకాకుళం కవులకు వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ రచయితల వేదిక సభ్యులు పి.మాలతి, జి సునీత, ఉర్లం.శివతేజ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో ధర్మాన....



**నరసన్నపేట, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఉర్జాం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ (కార్యకర్తల తో కృష్ణచైతన్య) కార్యక్రమం లో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ను మొదలుపెట్టిన జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ మరియు యువ నాయకులు డాక్టర్ కృష్ణ చైతన్య. ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల్లో సైతం ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ వర్తించే విధంగా అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా గ్రామస్థాయిలో వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. డాక్టర్ కావాలనే ఆలోచన కలిగిన పేద, సామాన్య వర్గాల చెందిన పిల్లలకు వారి లక్ష్యం నెరవేరే విధంగా కొత్త మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారని చెప్పారు. అటువంటి మెడికల్ కళాశాలలో ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడికి అందించవలసిన వైద్యం, పేద విద్యార్థులకు డాక్టర్ కావాలని ఆలోచనలను నాశనం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం కుట్ర పై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు మండల బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమా మహేశ్వరరావు రాష్ట్ర యూత్ కార్యదర్శి చింతు రాఘవ, సర్పంచ్లు బంకా చక్రధర్, యాపార ధర్మారావు , కణితి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ బుక్ లో నేరుగా కార్యకర్తలే ఫిర్యాదు చేయవచ్చు...

**- వైసిపి యువ నేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య..**



**నరసన్నపేట, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం రావులవలస - కోమర్తి క్లస్టర్ పరిధి స్థానిక ఒక ప్రైవేటు కళ్యాణమండపం లో రచ్చబండ (కార్యకర్తల తో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో సంక్షేమం కంటే కక్షలకే అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వైసీపీ కార్యకర్తలను ఇబ్బందుల గురి చేయడమే కూటమి లక్ష్యంగా పాలను కొనసాగుతుందని, అందుకోసమే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ఆవిష్కరించాలని, కార్యకర్తలకు జరిగిన అన్యాయాలను, కష్టాలను కార్యకర్తలే నేరుగా డిజిటల్ బుక్ లో నమోదు చేయవచ్చునని సూచించారు. కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని భరోసా ఇచ్చారు. వైసీపీ కార్యకర్తలకు రాబోయే జగనన్న పాలనలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళిధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, మండల అధ్యక్షులు లుకలాపు రవి, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్ నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు , నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు మద్దు కృష్ణారావు, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు , కింతలి చలపతి , మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, సర్పంచ్లు కనపల శేఖర్ రావు, పల్లి బుల్లయ్య , ఉంగటి రాజు , యాబాజీ రమేష్ ఎంపిటిసి పంచిరెడ్డి సత్యం , సురవరం పాపినాయుడు , దుల్ల రమణ , రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్ , మండల ఉప అధ్యక్షులు తోట భార్గవ్ , కోల ఈశ్వరరావు మద్దు అమ్మన్నాయుడు , పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ బాలికా దినోత్సవం...



**శ్రీకాకుళం, అక్టోబర్ 11 , మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని దమ్మలరెల్లి వీధి , 29వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గూన పాలెం సెక్టార్ సూపర్వైజర్ యోగీశ్వరి, ఏఎన్ఎం గాయత్రి, ఆశా వర్కర్ డిల్లీశ్వరి,అంగన్వాడీ వర్కర్స్ కె. పార్వతి, ఎల్. జ్యోతి, అంగన్వాడీ ఆయాలు శశి, శారద పాల్గొన్నారు. సెక్టార్ సూపర్వైజర్ యోగేశ్వరి మాట్లాడుతూ 11 -18 సంవత్సరాల బాలికలకు చైల్డ్ మ్యారేజ్, వ్యక్తిగత పరిశుభ్రత-ఆరోగ్యం కోసం, పౌష్టికాహారం కోసం , మానవ అక్రమ రవాణా కోసం అవగాహన కల్పించారు. బాలిక విద్యకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమాజ నిర్మాణంలో బాలికల పాత్ర గణనీయంగా ఉంటుందని అన్నారు.

## గెడ్డలపాడు లో రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు

**- పొంచి ఉన్న ప్రమాదం - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం**



**సంతబొమ్మాళి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో లక్కివలస గ్రామ పంచాయతీ తీర ప్రాంతానికి అనుకొని ఉన్న గెద్దలపాడు గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ లు చుట్టూ కంచె లేక ప్రమాదానికి పొంచి ఉంది. గ్రామంలో ప్రధాన రహదారి లో ఉన్న రచ్చ బండ కు అత్యంత సమీపంలో పిల్లలకు అందె ఎత్తులో ఉన్న ఈవిద్యుత్ ట్రాన్స్ఫర్మార్లు ఒక సిమ్మెంట్ దిమ్మ పై పెట్టిన విద్యుత్ సిబ్బంది ఈ ట్రాన్స్ఫర్మర్లు చుట్టూ రక్షణ కవచం పెట్టలేదు. వీటికి పెట్టిన వైర్లు కూడ కిందకి వేలాడుతూ ఉన్నాయి. ఎవరైనా అదమరచి అటుగా వెళితే ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకొని ఈ ట్రాన్స్ఫర్మలర్లు చుట్టూ కంచె ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగ కుండా నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**కోటబొమ్మాళి అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలోని కురుడు పంచాయతీ పాకివలస గ్రామం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త, ప్రస్తుత రేషన్ డీలర్ చింతల సింహాచలం తండ్రి చింతల మల్లేసు ఇటీవలే అనారో గ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి శనివారం పి.ఎ.సి. ఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరి వర ప్రసాద్ పరామర్శించారు. మృతుని కుమారుడు సింహాచలంకు ఆ కుటుంబ నేపథ్యం, స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల మాజీ అధ్యక్షుడు తర్ర రామకృష్ణ, మాజీ సర్పంచ్ లు సిమ్మ నారాయణరావు, గుండ లక్ష్మణరావు, పల్లి రాంబాబు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి

**- ఉమా సహిత నీలకంటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి క్రమశిక్షణతో మెలగాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలంలోని కుమ్మరిపేట గ్రామంలో శనివారం శ్రీఉమా సహిత నీలకంటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మంలో ఆలయాలకు ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. భక్తి భావంతో మెలిగే వారికి మానసిక, శారీరక ఉన్న అసం కలుగుతుందని అన్నారు. పురాతన ఆలయాలను కాపాడుకోవడంతో పాటు కొత్త ఆలయాలను నుంచి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనిషి కోరికలను, ఆలోచనలు అదుపులో ఉంచి వారిని సన్మార్గంలో నడిపించడంలో ఆలయాలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ ఆలయ నిర్మాణానికి నడుం బిగించడం ఆనందంగా ఉందని వివరించారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని విభంగా నిర్వహించారు. అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రతి ఒక్కరికి ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం..ఉన్న లేనట్లే..!!

వివిధ స్థాయిల్లో జరిగే అవినీతిని బయటపెట్టడం, జవాబుదారీతనాన్ని పెంచడం, అభివృద్ధి, సంక్షేమాలపై తెలుసుకోవడం, ప్రభుత్వ రికార్డుల తనిఖీ ఆర్టీఐ సామాన్యులకు కల్పించిన ఒక ప్రధాన అస్త్రం కూడా. ఇది అమలులోకి వచ్చి ఇరవై ఏండ్లే అయినా.. దీనికి తొలి అడుగు పడినది దశాబ్దాల కిందటే అని చెప్పొచ్చు. 1976లో ఉత్తరప్రదేశ్ స్టేట్ వర్సెస్ రాజ్ నారాయణ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పునిస్తూ.. ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పని తీరుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తప్పకుండా ఇవ్వాల్సిందే.! సమాచార హక్కు రాజ్యాంగ ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగమని, స్వేచ్ఛ హక్కు 19(1)(ఏ)లో ఇమిడి ఉందని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతనే సమాచార హక్కు చట్టం రూపొందించుకోవాలనే ఆలోచన పాలకుల్లో వచ్చింది. అనంతరం 2005 నుంచి అమలులోకి వచ్చింది.

**విజయాలెన్నో..అడ్డంకులన్నే..**

రెండు దశాబ్దాల కాలంలో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారులు సాధించిన విజయాలెన్నో ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా 2జీ స్పెక్ట్రం కేటాయింపులు, కామన్వెల్త్ గేమ్స్, కోల్ గేట్ స్కామ్ అవినీతి గుట్టు బయట పెట్టడంలో ఆర్టీఐ కీలకంగా నిలిచింది. జాతీయ ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్, రికార్డుల తనిఖీలో ఎంతో సమర్థవంతంగా వినియోగించుకునేలా దోహదపడింది. ఇక దరఖాస్తుదారులకు అడ్డంకులు కూడా చాలా ఎక్కువే. సమాచారం ఇచ్చేందుకు అధికారులు కావాలనే ఆలస్యం చేయడం, లేదా అసంపూర్తిగా ఇవ్వడం, లేదంటే దరఖాస్తులను తిరస్కరించే పరిస్థితులను నూటికి తొంభై శాతం మంది ఎదుర్కొంటుంటారు. అవినీతి బహిరం పరిచే ఆర్టీఐ కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడడం, దాడులు వంటివి చేస్తున్నారు.

**ఇప్పటివరకు వందల మంది కార్యకర్తల పై దాడులు..**

ఆర్టీఐ కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడడం, దాడులు వంటివి చేస్తున్నారు. ఇప్పటివరకు వందల మంది కార్యకర్తలు హత్యకు గురయ్యారు. వేలమంది దాడులు ఎదుర్కొన్నారు. దేశంలో సామాన్యులు సమాచార హక్కును పొందడంలో ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులను ఎదుర్కొంటున్నట్టు సర్వేలు తేల్చిచెబుతున్నాయి. 30 రోజుల గడువులోపు ఇవ్వాల్సిన సమాచారానికి నెలల, ఏండ్లకు ఏండ్లు ఎదురు చూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయి.

ఇందుకు ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం, పారదర్శకత పాటించకపోవడం కారణాలని సమాచార నిపుణులు సైతం పేర్కొంటున్నారు.

**అవగాహన కల్పించని ప్రభుత్వాలు..**

దేశంలోని పౌరులకు ఆర్టీఐ ఒక శక్తిమంతమైన సాధనం అయినప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో సరిగా అవగాహన కల్పించడం లేదు. ప్రచారమూ చేయడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని చాలామందికి ఆర్టీఐ ఉందనేది కూడా తెలియదు. తద్వారా ఆఫీసుల్లో సమాచారాన్ని పొందే హక్కు సామాన్యులకు దక్కడం లేదు. పాఠశాల స్థాయి నుంచే సమాచార హక్కు ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించాలి. కేంద్ర, రాష్ట్రాల కమిషన్ల వెబ్సైట్లు కూడా యూజర్ -ఫ్రెండ్లీగా లేవు. అప్లికేషన్ల ఫాలోఅప్, ఓటీపీల్లో లేట్, పేమెంట్ ఫెయిల్యూర్లు వంటి టెక్నికల్ ఇష్యూలు దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారాయి. దరఖాస్తుదారులు కావలసిన సమాచా పొందేందుకు నగదును చెల్లిస్తున్నా.. సమాచారం ఇవ్వకుండా.. చట్టాన్ని సరిగా అమలు చేయకుండా నీరుగార్చుతున్నారు. ఇలాంటివి కూడా చట్టాన్ని బలహీనం చేస్తూ.. పారదర్శకతకు విఘాతంగా మారాయి. ఆర్టీఐ కమిషన్లను బలోపేతం చేసి.. డిజిటల్ టెక్నాలజీని మెరుగుపరచాలని దరఖాస్తుదారులు, సమాచార నిపుణులు పేర్కొంటున్నారు.

**ఆర్టీఐ విజయవంతం అమలవ్వాలంటే..**

కమిషన్లను క్రమానుగతంగా బలోపేతం చేస్తుండాలి. మౌలిక వసతులు కల్పిస్తుండాలి. దరఖాస్తులను, అప్పీళ్లను సకాలంలో పరిష్కరించాలి. ఇలా సమాచారం వేగంగా, స్పష్టంగా పొందినప్పుడే సామాన్యులు ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకుగా భాగస్వాములవుతారు. ఇలా చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. ఆఫీసుల్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తుంటే.. ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు. మెరుగైన సేవలను అందడంతోపాటు అధికారుల్లో పారదర్శకత కూడా పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. ఇలాంటి చర్యలు తీసుకున్నప్పుడే ప్రజాస్వామ్య విజయవంతానికి ఓటు హక్కు మాదిరిగానే సమాచార హక్కు తయారవుతుంది.

**పేరుకుపోతున్న లక్షల దరఖాస్తులు..**

దేశంలో కేంద్ర, రాష్ట్రాలకు వేర్వేరుగా సమాచార హక్కు కమిషన్లు ఉన్నప్పటికీ ఎవరూ.. చట్టాన్ని సరిగా అమలు చేయడం లేదు. కేంద్ర, రాష్ట్రాల్లోని కమిషన్లలో ఏటేటా లక్షల్లో దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. అప్పీళ్లపైనా విచారణ వేగంగా, సరిగా జరగడంలేద ఆర్టీఐ కమిషన్ల నియామకాల్లోనూ రాజకీయ అధికార జోక్యం కూడా ఎక్కువే.

ఆర్టీఐ కమిషన్ల నియామకాల్లోనూ రాజకీయ అధికార జోక్యం కూడా ఎక్కువే. సకాలంలో నియామకాలు చేయడం లేదు. కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన వ్యక్తులను నియమించడం లేదు. ఇలాంటి ఆరోపణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్నాయి. ఇవి సందర్భానుసారం సామాజిక మాధ్యమాల్లోనూ చూస్తుంటాం కూడా. 2019లో సమాచార5 హక్కు చట్టంలోని సెక్షన్ 13, 16లను కేంద్ర ప్రభుత్వం సవరించి.. సమాచార కమిషనర్ల పదవీ కాలాన్ని నిర్ణయించే బాధ్యతను కట్టబెట్టుకుంది. కేంద్రం తీరుతో సమాచార కమిషనర్ల స్వతంత్రతకే ముప్పు తలెత్తిందని, సమాచార హక్కు చట్టం ఉనికి ప్రమాదమని సమాచార నిపుణుల నుంచి విమర్శలెన్నో వచ్చాయి. ఆర్టీఐ జబ్బుపడిన చట్టంగా మారిందని వ్యాఖ్య కూడా చేశారు.

**బయటకొచ్చిన అవినీతి కుంభకోణాలు..**

దేశ ప్రజలకు ప్రభుత్వం, పాలకులు జవాబుదారీ తనం ఉండాలని సదుద్దేశ్యంతో యుపిఏ 2 ప్రభుత్వం 2005 సమాచార హక్కు చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం అమలులోకి వచ్చిన నాటి నుండి దేశంలోను ఉమ్మడి ఏపిలో అనేక అవినీతి కుంభకోణాలు బైటకు వచ్చాయి. ఈ చట్టం మూలంగా ప్రభుత్వ కార్యాలయాల నుండి తనకు కావలసిన దస్త్రాలను సామాన్యుడు సైతం తీసుకోగాలుగుతున్నాడు. కొన్ని సందర్భాలలో మదమెక్కిన ప్రభుత్వాలను సైతం ఆర్టీఐ మెడలు వంచగలుగుతుంది. పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తుతం నడుపుతున్న ఓట్ చోర్ పోరాటం ఈ చట్టం చలవే. దేశ వ్యాప్తంగా సామాన్యుడికి సమాచార చట్టం వజ్రాయుధంగా ఉపయోగపడుతుంది. సామాన్యుల ఆయుధం వలన అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అవినీతి అనుమతులు, అడ్డగోలు నిర్ణయాల వలన ప్రజలకు కలిగే ఇబ్బందులు చట్టంతో బయటపడుతున్నాయి. దీనితో నేతలు గుట్టు రట్టవుతుంది. ఈ చట్టం అమలులోకి వచ్చాక అవినీతి పరులను అనేక సందర్భాలలో ప్రజలు బండకేసి బాదిన దాఖలాలు అనేకం ఉన్నాయి.

**ఏపి లో చట్టం అమలు తీరు..**

సమాచార హక్కు చట్టం కమిషన్ ఛైర్మన్, డైరెక్టర్స్ నియామకాల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండటంతో చట్టం అమలు తీరే మారిపోతుంది. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ పనితీరుపై ప్రజల నుంచి అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. కమిషన్ ఉన్నా లేనట్లేనని సమాచార హక్కు కార్యకర్తలు వాపోతున్నారు. రాష్ట్ర కమిషన్ కు అప్పీల్ చేసుకున్న దరఖాస్తులు సంవత్సరాల తరబడి బుట్టదాఖలైపోతున్నాయని విమర్శలు ఉన్నాయి. 2024 డిసెంబర్ 20న స్టేట్ కమిషన్ లో అప్పీల్ చేసుకున్న అప్పీల్ నెంబర్ 16016/2024,16039/2024 కు ఇప్పటికీ వచ్చి వాయిదా రాలేదు. బాధితుడు ఇప్పటికే పలుమార్లు కమిషన్ ఆఫీసు చుట్టూ చక్కర్లు కొడుతున్న ఫలితం శూన్యం. సుదూర ప్రాంతాలకు చెందిన సమాచార హక్కు కార్యకర్తలు ఎప్పటికీ అప్పుడు రాజధానికి వెళ్లి తమ దరఖాస్తులపై విచారణ కొరలేని పరిస్థిలో ఉన్నారు.రాష్ట్ర సమాచార కమిషన్ వెబ్సైట్లో పొందుపర్చిన ఫోన్ నెంబర్స్ కు ఫోన్ చేసినా చెవిటివాడి చెవులో శంఖ ఉదినట్లేనని అంటున్నారు. వందలు సార్లు ఫోన్ చేసినా ఎవరూ ఫోన్ ఎత్తి సమాధనం చెప్పడం లేదని వాపోతున్నారు. రాష్ట్ర కమిషన్ తీరు వల్ల క్రింది స్థాయి అవినీతి అధికారులకు, సమాచారం ఇవ్వ నిరాకరించిన అధికారులకు రెక్కలు వస్తున్నాయి. గతంలో కమిషన్ సభ్యులు జిల్లాలు, డిపార్ట్ మెంటు వారి ఆర్టీఐ దరఖాస్తులు పై రివ్యూలు నడిచేవి. ఒకటి రెండు వాయిదాలు చూసి కమిషన్ చట్టపరమైన చర్యలకు ఉపక్రమించడంతో చట్టానికి, దరఖాస్తు దారుణికి న్యాయం జరిగేది. ఇప్పుడు రివ్యూలు లేవు చట్టం అమలు చేయని అదికారులపై చర్యలు లేవు సామాన్యుడికి న్యాయం లేదు.

**విశాఖపట్నం జిల్లాలో చట్టం అమలు తీరు..**

విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా మంది ప్రభుత్వ సిబ్బందికి 2005 సమాచార హక్కు చట్టం పై అవగాన లేదనిపిస్తుంది. సంవత్సరాల తరబడి దరఖాస్తులను తొక్కిపట్టి ఉంచినవారు కొంతమంది ఉంటే మరికొంతమంది అధికారులు ఎండార్స్ మెంట్స్ ఇస్తున్నారు. దరఖాస్తు దారుడు పాలన డాక్యుమెంట్ కావాలని అడిగితే పొంతనలేని సమాధానాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. చట్టం పై అవగాహన కలిగిన దరఖాస్తుదారులు కూడా కొంతమంది రెవెన్యూ, జీవీఎంసీ అధికార్లు బుకాయించడం విశేషం. దరఖాస్తు నెంబర్ 00290/ఏసిపి -3/జి1/జోన్ 3 ప్రకారం జీవీఎంసీ జోన్ 3విభాగంలో తన నివాసముంటున్న (ఫ్లాట్ యజమాని) అపార్ట్ మెంట్ కు సంబంధించి స్పేసిఫిక్ వివరాల కోసం దరఖాస్తుచేస్తే జీవీఎంసి వెబ్ సైట్లో తీసుకోమని ఎండార్స్ మెంట్ ఇచ్చిన అధికారులు ఉన్నారు. మద్దిలపాలెంలో నాలుగు అడుగుల సందులో నలభై ఫ్లాట్స్ అపార్ట్ మెంట్ కు సంబంధించి వివరాలు కోరుతూ అదే జోన్ లో ఆర్టీఐ దరఖాస్తు నెంబర్ 00282/ఏసిపి -3/జి1/జోన్ 3 చేయగా వెబ్ సైట్ లో తీసుకోమని ఎండార్స్ మెంట్ ను దరఖాస్తుదారు మోహన కొట్టారు. భీమునిపట్నం మండలం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పెండింగ్లో ఉన్నాయి. ఇలా జీవీఎంసీ, రెవెన్యూ డిపార్ట్ మెంట్లలో సమాచారం రాక దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. పోలీస్ విభాగంలో ఇక దరఖాస్తు చేయడానికి సాహసమే చేయలేక సమాచార కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారంటే ఇక ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇప్పటికైన ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సకాలంలో సమాచారం అందేటట్లు చర్యలు చేపట్టాలి. సమాచార రాష్ట్ర కమిషన్ ను 5పరుగులు పెట్టించాలని ప్రజా సంఘాలు, ఆర్టీఐ కార్యకర్తలు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఉన్న పిఐఒలకు, అప్పిలియేట్ అధికారులకు చట్టం పై అవగాహనతో పాటు ప్రజల పట్ల, ప్రజల పక్షాన పనిచేసేటట్లు ప్రభుత్వం వర్క్ షాప్ లు నిర్వహించాలని కోరుతున్నారు.

## ప్రైవేట్ స్థలంపై దళితుల ముసుగులో అంబేద్కర్ విగ్రహం పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పెందుర్తి, అక్టోబర్ 11, మేజర్న్యూస్:** పలు దినపత్రికలో "ప్రైవేటు స్థలాలపై దళిత విగ్రహాలు పెట్టి ప్రైవేట్ స్థలాలలో ఆక్రమించడానికి దళిత సంఘాలు ప్రయత్నిస్తున్నాయని" వచ్చిన పేపర్ కథనలకి పెందుర్తి అంబేద్కర్ సేవా సమితి తీవ్రంగా ఖండించింది.అవన్ని కథనాల నిరాధారమైనది.. మరియు దళిత సమాజం పట్ల పక్షపాత వైఖరిని సూచిస్తుంది. కేవలం కొందరి వ్యక్తుల చర్యలను అన్ని దళిత సంఘాలకు ఆపాదించడం తగదని అంబేడ్కర్ విగ్రహాలను కేవలం ఆక్రమణల కోసమే ఉపయోగిస్తున్నారనే విధంగా చిత్రీకరించడం తగదని .దీనిపై మా స్పష్టమైన అభిప్రాయం పెందుర్తి చినముసిడివాడ అంబేద్కర్ నగర్ సమీపంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాలకు ఎటువంటి సంబంధం లేదు దీనిపై ప్రభుత్వం తీసుకున్న ఎటువంటి చర్యల కైనా మేము సమర్థిస్తామని ప్రైవేటు ఆస్తులను ఆక్రమించడం చట్ట విరుద్ధమని వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి, అధికారులకు





పూర్తి అధికారం ఉందని . ఆక్రమణలను అరికట్టడానికి విగ్రహాలను ఒక సాకుగా చూపుతూ మొత్తం దళిత సమాజాన్ని బద్నాం చేయకూడదని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలు సామాజిక సమానత్వం, న్యాయం మరియు రాజ్యాంగ విలువలకు ప్రతీకలు. అటువంటి మహనీయుడి విగ్రహాలను అక్రమ కార్యకలాపాలకు ముడిపెట్టడం దారుణం.. దళిత సమాజంపై సామాజిక విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలను పెందుర్తి అంబేద్కర్ సేవా సమితి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ చదని ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీ చందోల వెంకటేశ్వర్లు , అధ్యక్షులు బోనెల యేసేబు (జోసెఫ్), ఉపాధ్యక్షులు బొండపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి తోట సుబ్బారాయుడు, గౌరవ అతిధి దుంబారి రామారావు, ఉపాధ్యక్షులు గొల్ల ఈశ్వరరావు,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ శ్రీమతి కల్యన,దుమ్మెద అప్పలసూరి, జలగడుగుల శ్రీనివాస్, జీవన్ కుమార్, అడ్వకేట్ అప్పారావు గౌరవ అధ్యక్షులు శ్రీ గుండు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూలోక మాత ఆలయ అభివృద్ధికి భూమి పూజ



**ఆనందపురం, అక్టోబర్ 11, మేజర్న్యూస్:** ఆనందపురం హైస్కూల్ సమీపంలో ఉన్న భూలోక మాత ఆలయ అభివృద్ధి పనుల కోసం భూమి పూజను శనివారం ఉత్సవ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మాణంతో పాటు భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గతంలో ఆలయం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో భక్తులకు ఇబ్బందులు కలిగేవని, ప్రస్తుతం పరిశుభ్రతతో పాటు ప్రహరీ ఏర్పాటు ద్వారా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు భక్తులు, గ్రామస్తులు సహాయ సహకారాలు అందించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.




## వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో అనకాపల్లి కొత్తూరు కూడలి సమీపంలో సిటీ లెవల్ పార్క్ శంకుస్థాపన



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం స్థానిక కొత్తూరు కూడలి సమీపంలో సిటీ లెవల్ పార్క్ కు శనివారం శంకుస్థాపన చేసిన అనకాపల్లి ఎం పి సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, విశాఖపట్నం మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ తదితరులు ఈ సందర్భంగా మెగాపార్క్ మొత్తం 5.68 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్నామని ప్రకటించారు.అనకాపల్లి మరియు సమీప గ్రామాల ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, ఆధునిక వసతులు, పచ్చదనం పెంపు మరియు అందమైన ప్రకృతి వాతావరణంలో పార్క్ నిర్మాణానికి రూపకల్పన చేశారు.ప్రాజెక్ట్ నిర్మాణానికి మొత్తం ఖర్చు 4.5 కోట్లు . సైట్ లెవెలింగ్, కాంపౌండ్ వాల్, ప్రవేశ ద్వారం, టికెట్ కౌంటర్ మరియు వాచ్‌మన్ గది నిర్మాణం కొరకు 1.45 కోట్లు.శౌచాలయాలు, అంతర్గత నడక మార్గాలు, నీటి సరఫరా పంపిణీ , బోర్లు కోసం 1.60 కోట్లు.యువతకు వ్యాయామం పరికరాలు, పిల్లల కోసం ఆటపరికరాలు, ఓపెన్ జిమ్ పరికరాలు నిమిత్తము రూ 45 లక్షలు. రూ 1.00 కోటి రూపాయల ఖర్చుతో ఆధునిక లైటింగ్, సురక్షితమైన విద్యుత్ వ్యవస్థ మరియు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.ఎం పి సీఎం రమేష్ , ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ , వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ , జాయింట్ కమిషనర్ కె రమేశ్ , సి ఈ వినయ్ కుమార్, ఎస్ ఈ భవానీ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఏపీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ గోవింద్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ముత్యాలమ్మపాలెం లో విషాదం

**- చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతు**

**పరవాడ ,అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** చేపలవేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతయ్యాడు. ఈ ఘటన మండలం లో గల ముత్యాలమ్మపాలెం వద్ద సముద్రంలో ఉదయం తెల్లవారుజామున మూడు గంటలకు జరిగింది . స్థానికుల కథనం మేరకు ఒక తెప్ప మీద చేపల వేటకు వెళ్ళగా ఒక బలమైన కెరటం వచ్చి తాకడం వలన అందులో ఒక వ్యక్తి అర్జిల్లి బంగార్రాజు ( 18) సముద్రంలోకి జారిపడిపోయాడనీ తెలిపారు.వెంటనే మరో కెరటం రావడం వల్ల మత్స్యకారుడు గల్లంతయ్యారు. వెంటనే మత్స్యకారులు మూడు తెప్పలతో గాలించిన ఆయనజాడ దొరకలేదు సమాచారం తెలుసుకున్న పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల ప్రసాదరావు ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల



సుజాత ముత్యాలు, పరవాడ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్, విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, స్థానిక ఎంపీటీసీ అర్జిల్లి రవి, మరియు కూటమి నాయకులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, పోలీస్ శాఖ, మెరైన్ పోలీస్ , మత్స్యశాఖ ,మరియు కోస్ట్ గార్డ్ వారికి సమాచారం అందించి సత్వరమే సహాయక చర్యలు చేపట్టమని కోరారు.

## వెంకటాపురంలో 152 అకేసియా కలప స్వాధీనం

**- అక్రమ కలప వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న రేంజర్ రాజేష్**

**- అనుమతులు లేకుండా కలప తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తాం**

**: నర్సీపట్నం రేంజర్ రాజేష్**

**నర్సీపట్నం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం రేంజర్ గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ అక్రమ కలప వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. నిజాయితీగా పనిచేస్తూ ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేయడం వలన అక్రమ కలప వ్యాపారులు ఆగడాలు కు అడ్డుకట్ట వేశారు. కోటవురట్ల మండలం వెంకటాపురం సమీపంలో ట్రాక్టర్ తో అకేసియా కలపను తుని తరలిస్తుండగా రేంజర్ అటవీ సిబ్బంది దాడి చేసి టాక్టర్ ను స్వాధీనం చేసుకొని నర్సీపట్నం రేంజ్ కార్యాలయం తరలించారు. ఈ సందర్భంగా రేంజర్ రాజేష్ మాట్లాడుతూ అక్రమంగా



తరలిస్తున్న 152 అఫీషియ కలపను స్వాధీనం చేసుకున్నామని సుమారు దాని విలువ రెండు లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నామని డిఎఫ్ఓ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తన నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తీర్చేందుకు ప్రయత్నిస్తా

**: అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** తన నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం ప్రజల నుండి స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో వినతి పత్రాలు స్వీకరించారు. వినతి పత్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల వెంటనే అధికారులతో మాట్లాడే పరిష్కరించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జీ కోడూరు రాళ్ల క్వారీ ను రద్దు చేయాలని విజయవాడ గనులు శాఖ వద్ద దళితుల ధర్నా

**నర్సీపట్నం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం జి. కోడూరు దళిత భూములను అనుకోని ఉన్న రాళ్ల క్వారీని రద్దు చేయాలని ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో దళిత రైతులు విజయవాడ ఉన్న భారతీయ గనులశాఖ కార్యాలయం నిరసన చేపట్టారు. ఈసందర్బంగా ఎఐబిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు మాట్లాడుతూ జి. కోడూరు దళిత భూములను అనుకోని ఉన్న రాళ్లక్వారీని రద్దు చేయాలనీ దళిత రైతులు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద 63 రోజులుగా నిరాహార దిక్షలు చేస్తే అక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే కానీ, ఆర్డీవో కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోని లేని పరిస్థితుల్లో ఉన్నారని, దీనిని బట్టి దళితులు పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. రాళ్ల క్వారీ వల్ల దళితులు వారి భూముల్లో వ్యవసాయం చేయడానికి బయపడుతున్నారని, ఎక్కడ రాయి పడుతుందో అని బయపడి భూముల్లోకి వెళ్ళటం లేదన్నారు. అలాగే రాళ్ల వల్ల సాగు చేసిన పంటలు కూడా పాడైపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి దళితుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాళ్ల క్వారీని రద్దు చేసి, దళిత రైతులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఈ సందర్బంగా అయన హేచ్చరించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు, కొల్లు గంగాధర్, అప్పలనాయుడు, దళిత అప్పారావు, లోవరాజు, పెంటయ్య, నాగభూషణం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## బాణాసంచా తయారీలో భద్రత ప్రమాణాలు పాటించాలి



**దేవరాపల్లి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** బాణసంచా తయారీ కేంద్రంలో భద్రత ప్రమాణాలు పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ ఐ వి. సత్యనారాయణ, తహసీల్దార్ పి. లక్ష్మీదేవి అన్నారు. మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో బాణసంచా తయారీ స్థావరాలను శనివారం వారు పరిశీలించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా బాణాసంచా తయారీ యజమానులకు సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.




## సుప్రీంకోర్టు న్యాయమూర్తి బిఆర్ గవయిపై దాడి హేయమైన చర్య



**పాలకొండ, మేజర్ న్యూస్ :** భారతదేశంలో దళితులకు రక్షణ కరువైంది సాక్షాత్తు భారత అత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తి గవయిపై దాడిని ఒక్కొక్క కంఠంతో ఖండించిన దళిత సంఘాలుముక్త కంఠంతో ఖండించారు. దళిత సంఘాలు దేశంలో దళితులకు రక్షణ కరువైందని సాక్షాత్తు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే దళిత గిరిజనులకు రక్షణ ఎక్కడ నుండి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సుప్రీం న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకొని బార్ కౌన్సిల్ నుంచి శాశ్వత సస్పెన్షన్ చేయాలని, దేశ ద్రోహం నేరం పై తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బత్తిన మోహన్, పాలకొండ డివిజన్ అధ్యక్షులు గురుబెల్లి రవికుమార్, దళిత యువసేన సంఘ సభ్యులు రాజ్ కుమార్, సీనియర్ నాయకులు జామి అనీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ద్వారా మెరుగైన వైద్య సేవలందించాలి

### 104 సేవలను తనిఖి చేసిన జిల్లా మేనేజర్ కృష్ణ




**గరుగుబిల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లోని ప్రజలకు 104 ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా 104 మేనేజర్ ఎస్ కృష్ణ అన్నారు.మండల పరిధి లోని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు 104 ద్వారా అందుతున్న వైద్య సేవ లను శనివారం 104 జిల్లా మేనేజర్ ఎస్ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.అదే విధంగా 104 వాహనంలో అన్ని రికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు.వాహనాన్ని తనీఖీ చేసి, పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలందించి, ప్రజలకు ఎటు వంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని 104 సిబ్బందిని ఆదేశించారు.అలాగే వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీ లించి, ఏదైనా మేజర్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అనంతరం 104 జిల్లా మేనేజర్ మాట్లాడుతూ గ్రామాల్లో 104 వాహనం ద్వారా అందుబాటు లో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈకార్యక్రమం లో 104 సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థుల విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### – జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**పార్వతీపురం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. కురుపాం, దుడ్డుకల్లు, దొర జమ్ము, రేగిడి, టిక్కుభాయిలో గల గిరిజన సంక్షేమ బాల బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలను శనివారం జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని తాగునీటిని, స్నానపు గదులు, మరుగు దొడ్లు, పాఠశాల ఆవరణ, వసతి గృహాల ఆవరణలను జేసీ స్వయంగా పరిశీలించారు. పాఠశాలల్లోని ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని అన్నారు. పాఠశాల పరిసరాలను, మరుగుదొడ్లు, ఆవరణను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని, తద్వారా రోగాలు దరిచేరవని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని, ప్రోటీన్లు, విటమిన్లు ఉండేలా ఆకు, కూరగాయలు, గుడ్లను ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, అనారోగ్యానికి గురైన వెంటనే వైద్య సదుపాయాలు కల్పించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







### నాణ్యమైన మద్యం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పని చేస్తున్నాయి

### – ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ సిఐ డి.పద్మావతి



**సీతానగరం, అక్టోబర్ 11 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో నూతన మద్య విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నాణ్యమైన మద్యం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తున్నాయి ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ సిఐ డి. పద్మావతి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు విజయనగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వారి ఆదేశాల మేరకు సీతానగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం షాపులు నందు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించాక అక్కడికక్కడే నమూనాలను పరీక్షించి ఆ తరువాత రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నంలో గల ఎక్సైజ్ లేబరేటరీ కి పంపించడం జరుగుతుంది. ఇందులో భాగంగా గత అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు సీతానగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీతానగరం, బలిజిపేట, గరుగుబిల్లి మండలాల్లో గల 12 లైసెన్స్ ప్రైవేట్ మద్యం షాపుల నుండి నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించడం జరిగింది నివేదికలో ఇచ్చిన వివరాలను బట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్నటువంటి మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్టుగా వెల్లడైంది ఈ నెలలో గత వారం రోజుల నుంచి స్టేషన్ పరిధిలో అన్ని షాపులలో మద్యం నాణ్యత కోసం స్పాట్ టెస్టులు నిర్వహించడం జరిగింది మరియు సాంపిల్స్ ని విశాఖపట్నం లేబరేటరీ కి పంపించడం జరిగింది. ఇక మీదట కూడా ప్రతి నెల అన్ని షాపుల నందు నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం యొక్క నాణ్యతను తెలుసుకోవడం జరుగుతుంది. మరియు ఈ సందర్భంగా వినియోగదారులకు ఎవరికైనా మద్యం నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే మా టోల్ ఫ్రీ నెంబరు 14405 కి ఫిర్యాదు చేయవచ్చునని ఆమె తెలియజేశారు.

## చెల్లింపేట గ్రామంలో పోషణ మహా-కార్యక్రమం



**బలిజిపేట అక్టోబర్ 11 మేజర్ న్యూస్ :** మండలం చెల్లింపేట గ్రామం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి పద్మ ఆధ్వర్యంలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్,టాటా ట్రస్ట్ సపోర్ట్ సమన్వయంతో " పోషణమహా-కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు తల్లులు, మహిళలు మరియు ఇతరులు లకు పోషకాహారం, ఊబకాయం, మాల్ న్యూట్రిషన్,10- రకాలు ఆహారాలు (సమతుల ఆహారం), పోర్ట్ ఫైడ్ రైస్, నూనెలు, చక్కెరలు, ఉప్పు వినియోగం గురించి పిల్లలు పెంపకంలో తండ్రులు కూడా బాధ్యత వహించాలి అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ పద్మావతి కమ్యూనిటీలో ర్యాలీ, హ్యాండ్ వాష్ ప్రక్రియలు గురించి చేసి చూపించారు .ఈ కార్యక్రమంలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ అసోసియేట్‌లు పిజగన్మోహన్, సీతంపేట ప్రోగ్రామ్ అసోసియేట్ అల్లు.కృష్ణారావు, ఆశా వర్కర్ శివ కుమారి, కెడబ్ల్యూ డబ్ల్యూ లక్ష్మీ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

# నేడు పాములవలసలో కనకదుర్గ తల్లి గ్రామ దేవత పండగ

## – ముగ్గురమ్మల మూలపుటమ్మ.. కనకదుర్గమ్మ – బెజవాడ నుంచి పాముల వలసకు పలస వచ్చిన కనకదుర్గమ్మ

## గ్రామ దేవత కనకదుర్గ తల్లిపై ప్రత్యేక కథనం





**తెర్లాం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** ఆంధ్రుల ఆరాధ్య దైవం ముగ్గురమ్మల మూలపుటమ్మ బెజవాడ కనకదుర్గమ్మ ఆ తల్లి విజయవాడ నుంచి పాములవలసకు నాటు బండి పైన తరలివచ్చి నాటి నుంచి నేటి వరకు అత్యంత వైభవంగా తన పండగ జరుపుకునే ఉత్సవ ప్రత్యేక కథనం.. ఇక వివరాల్లోకి వెళితే... 19 50 సంవత్సరంలో పాములవలస గ్రామానికి చెందిన గిరిజన కుటుంబానికి చెందిన దీసరీ రామందొర అనే వ్యక్తి విజయవాడ దుర్గా దేవి ఉత్సవాలకు తన బంధువుల ఇంటికి వెళ్లి ఆ తల్లిని దర్శించుకున్నాడు. అయితే అతను తిరుగు ప్రయాణం చేస్తూ ఆ తల్లిని స్మరించుకొని నాటు బండిపై విజయవాడ నుంచి పాములవలస గ్రామానికి వచ్చిన నేపథ్యంలో ఆ తల్లి దుర్గామాత నాటు బండి పైన వెనకన మనిషి రూపంలో అతనికి దర్శనమిచ్చి అతనితో మాటామంతి ఆడుతూ పాముల వలస గ్రామ సమీపానికి వచ్చి అంతర్ధానమైందనీ నాటి మాట. ఇలా ఆ తల్లి అంతర్ధానం అవడం అతనుకి ఆశ్చర్యాన్ని గురిచేసింది. ఇంతవరకు తనతో మాట్లాడానా ఆమె కనిపించకపోవడంతో ఆ రామందొర స్వామి కి అది ఒక కల లేక దైవమా అని అయోమయంలో పడ్డాడు. అతనికి ఆ రాత్రి ఆ తల్లి దుర్గమ్మ కలలో కనిపించి తనని గ్రామ సమీపంలో గల వేప చెట్టు దగ్గర ప్రతిష్టించి పూజలు చేయాలని కోరినట్టు అతను గ్రామస్తులకు తెలియజేశాడు. దరిమిలా అతను ఇంట్లో ఆ తల్లి ప్రతిమను ఆరాధిస్తూ అందరిని ఆ తల్లిని పూజిస్తే సకల పాపాల దోష నివారణతో పాటు పాడిపంటలు సస్యశ్యామలంగా ఉంటాయని గ్రామ పెద్దల దృష్టిలో పెట్టి వేప చెట్టు దగ్గర ఒక కర్ర చెక్క బొమ్మను ప్రతిమగా చేసి పూజలు ఆరంభించేలా ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి ఆ తల్లి ఆ గ్రామాన్ని ప్రజలను కాచి కాపాడుతూ ప్రతి ఏటా చేదోడు వాదోడుగా నిలుస్తూ కాపాడుతుందని నమ్మకంతో ప్రతి ఏటా గౌరీ పౌర్ణమి మరుసటి శని ఆదివారాలు ఆ తల్లిని కొలవాలని గిరిజన కుటుంబానికి చెందిన రామందో ర స్వామి భక్తుడు ప్రజలకు వివరించాడు .అయితే ఆ తల్లిని ఆరోజున ఆబాల గోపాల సైతం ఆరాధిస్తూ దాదాపు పది దశాబ్దాలుగా పండగ ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న నేపథ్యంలో ఆ గిరిజన భక్తుడు రామందొర స్వామి రెండు మూడు రోజులలో తాను మరణిస్తానని తెలుసుకొని ఆలోచన చేసి ఆ తల్లిని వేరే దిశగా వెళ్ళిపో కుండా గ్రామ నలుమూలల ఆమె వెళ్లకుండా దారులు కట్టాడని గ్రామ పెద్దలు చెప్పిన మాట. తద్వారా ఆ తల్లి ఆ గ్రామానికి అంకితమై ఉంటుందన్న నమ్మకంతో ప్రజలు ఆమెను కొలుస్తూ ఆరాధిస్తున్నారు. అయితే అతను మరణాంతరం అతని కుమారుడు చె ల్లందర స్వామి తన కూతురు దుర్గమ్మ వారిరువురూ కొన్నాళ్లపాటు ఆ తల్లిని ఆరాధిస్తూ ఘనంగా వైభవంగా పండగ నిర్వహిస్తూ వస్తున్నారు. అలాగే మరి కొన్నాలు దాటిన తర్వాత ఆ ఇద్దరు మరణించారు .వారి కుటుంబానికి సంబంధించి వారి మన వలు మనవరాలు ఆ తల్లిని ఆరాధిస్తూ పూజలు నిర్వహిస్తుంటారు. ఇదిలా ఉండగా రామందొరస్వామి తన తల్లిని ఆరాధించిన సమయములో దూర ప్రాంతాల నుంచి తన దగ్గరకు వచ్చి తన ఇచ్చే రక్ష ఎవరికైనాచిల్లంగి వంటి భూతప్రేత పిచాచియులకు వైద్యం అందించే దిశగా అతను అప్పట్లో రూపాయి పావలాకి రక్ష ఇచ్చేవాడు. ఇచ్చిన రక్ష మనుషులు గాని పశువులు గాని కట్టిన వెంటనే వారికి ఆరోగ్యం కుదుడుపడి ఆ తల్లిని ఆరాధించడం సర్వసాధారణమైనవిషయంగా భావించవచ్చు. అయితే కొందరు అతను చెప్పే ప్రశ్నలకు ఎగతాళి చేసి మార్గమధ్యంలో అతనిని వేలంకోలం చేసిన విషయాలు అతను ప్రశ్న రూపంలో గ్రహించి అప్పట్లో 10 పైసలు ప్రశ్నకు ఇచ్చేవారు. అతని ఎవరైతే దారిలో వేళాకోళం చేసి అతని దగ్గరికి ప్రశ్నకు వచ్చేవారు అలాంటి ప్రశ్నలను వారి పిలిచి తిరస్కరించిన సంఘటనలు కూడా లేకపోలేదు. అప్పటినుంచి ప్రతి ఒక్కరూ అతనిని దైవంగానే భావిస్తూ అతను ఇచ్చే రక్ష కడుతూ ఎలాంటి చీడ పీడ లేకుండా నివారణ చేయగలిగిన శక్తివంతుడు ఆ రామందర స్వామి. అలాగా అతని పెట్టిన ఆ రక్ష ఇ ప్పటికీ 100 రూపాయ లకు చేరి దూర ప్రాంతాలనుంచి వచ్చిన ప్రతి ఒక్క బాటసారులు ఇప్పటికీ తీసుకు వెళుతున్న తీరు వర్ణనాతీతం. ఇదిలా ఉండగా పాములవలస గ్రామానికి చెందిన కొప్పల వెలమ కుటుంబానికి చెందిన సుప్రసిద్ధ రంగస్థలం నటులు కీర్తిశేషులు అమరపు సత్యనారాయణ జాతీయ దేశ విదేశాలలో తాను పౌరాణిక నాటక రంగంలో శ్రీకృష్ణ పాత్ర ధరించి ప్రపంచానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న మహానటుడు ఆయన .ప్రతి ఏడాది ఆ తల్లి ఉత్సవాలలో తన ప్రదర్శన చేసి ఆ తల్లి కృపకు పాత్రులు అయ్యేవారు. ఆ తర్వాత అతను మరణించిన తర్వాత గ్రామ పెద్దలు అదే బాటలో నడిచి పలు రకాల సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఆ తల్లి పండగను అంగరంగ వైభోపేతంగా నిర్వహించేందుకు గ్రామ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయడం అనేది ఆనవాయితీగా వస్తున్న ఆచారంగానే చెప్పవచ్చు. ఈ పండుగకు దూర ప్రాంతాలలో ఉన్న విదేశాలలో ఉన్న సరిగ్గా గౌరీ పౌర్ణమి అయిన మరుసటీ రోజున శని ఆదివారలో జరుగు ఈ పండుగకు విధిగా హాజరై ఆ తల్లి దీవెనలు ఆశీస్సులు పొందడానికి రావడం ఎంతో గర్వకారణంగా ఆ గ్రామస్తులు ఇప్పటికీ చెబుతూనే ఉంటారు. ఈ నేపథ్యంలో ఆదివారం అమ్మవారి ఘట మహోత్సవానికి గ్రామ ఉత్సవ కమిటీ ఎన్నో రకాల సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆ తల్లి దీవెనలు ఆశీస్సులు నిండుగా మెండుగా ఉండాలని మనసారా కోరుకుంటూ అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నారు. మరి ఆ తల్లి కరుణ నిరంతరం ఆ గ్రామానికి పాడిపంటలు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఇచ్చి కాపాడాలని మనమంతా కోరుకుందాం.. మరి..!

## కల్తీ మద్యం అమ్మినా, తయారు చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం

### – ఎక్సైజ్ సిఐ నాయుడు



**బొబ్బిలి, అక్టోబర్,11: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నూతన మధ్య విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నాణ్యమైన మద్యమును అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తున్నాయని ఎక్సైజ్ సిఐ పి. చిన్నం నాయుడు తెలిపారు.ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు బొబ్బిలి స్టేషన్ పరిధిలో25 మద్యం షాపులు మరియు 3 బార్ల నందు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించాక అక్కడికక్కడే నమూనాలను పరీక్షించి ఆ తరువాత రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నంలో గల ఎక్సైజ్ లేబరేటరీ కి పంపించడం జరుగుతుంది. ఇందులో భాగంగా గత అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు 230 నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించడం జరిగింది. నివేదికలో ఇచ్చిన వివరాలను బట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్నటువంటి మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి నాణ్యమైనదిగా ఉన్నట్టుగా వెల్లడైంది ఇక మీదట కూడా ప్రతి నెల అన్ని షాపుల నందు నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం యొక్క నాణ్యతను తెలుసుకోవడం జరుగుతుంది. వినియోగదారులకు ఎవరికైనా మద్యం నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు మరియు కల్తీ మద్యం ఎవరైనా తయారుచేసిన, కల్తీ మద్యాన్ని అమ్మిన మాకు ఫిర్యాదు చేయవచ్చు.

## 13న కల్తీ మద్యంపై యుద్ధఘోష : జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు



**నెల్లిమర్ల, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** ఈనెల 13న కల్తీ మద్యంపై యుద్ధఘోష పేరిట కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జెడ్పీటీసీ, వైసిపి మండల అధ్యక్షులు గదల సన్యాసి నాయుడు చెప్పారు. శనివారం ఆయన విలేకరు లతో మాట్లాడారు. నెల్లిమర్ల పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రజల ప్రాణాలను రక్షించే ఈ పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. కల్తీ మద్యం తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తూటి కాడ కషాయంతో దోమపోటు నివారణ



**బాడంగి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** మండలంలోని ముగడ యూనిట్‌లోని బొత్సా వాని వలస గ్రామంలో శనివారం రైతులు బొత్సా ఆది నారాయణ, బొత్సా శంకరరావు వరి పంట పొలాల్లో దోమపోటు కనిపించడంతో, దానికి నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్‌వన్‌వై ఈశ్వరరావు సమక్షంలో తూటి కాడ కషాయం తయారు చేయడం జరిగింది. ఈ కషాయం తయారీలో 10 కిలోల తూటాకు 15 లీటర్ల నీరు కలిపి ఐదు పొంగులు వచ్చే వరకు మరిగించాలి. సిద్ధమైన ద్రావణాన్ని ఒక ఎకరాకు 10 ట్యాంకులు పిచికారీ చేయాలి. ఈ కషాయంతో దోమపోటు పూర్తిగా నివారణ అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్–1 వై. ఈశ్వరరావు, ఐసీఆర్‌పి భవాని , రైతులు ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాందీ షాపులు ఆకస్మిక తనిఖీ చేసిన సిఐ రాజశేఖర్ నాయుడు




**కొత్తవలస. అక్టోబర్ 11 మేజర్ న్యూస్ :** కొత్తవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కొత్త వలస లక్కవరపుకోట వేపాడ మండలాలలో గల 17 షాపులను శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు సిఐ జిఎస్ రాజశేఖర్ నాయుడు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమలులోకి వచ్చినప్పటినుండి ప్రభుత్వము ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నాణ్యమైన మద్యాన్ని అందిస్తుందని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల అన్ని బ్రాందీ షాపులను రికార్డులను పరిశీలించారు కొనుగోలు చేసిన స్టాప్ కి రికార్డులో ఉన్న స్టాక్ ఎటువంటి తేడా లేదని అన్నారు. ఈ స్టేషన్ పరిధిలో ఎటువంటి అక్రమ మద్యం లేదని ప్రభుత్వం నెల్లిమర్ల డిపో నుండి సరఫరా చేస్తున్న మద్యం అందుబాటులో ఉందని తెలియజేసారు. ప్రజల ఆరోగ్యానికి మరియు ప్రభుత్వ ఆదాయానికి చేటు చేసే ఎటువంటి చర్యలను ఉపేక్షించేది లేదని సోషల్ మీడియాలో కానీ మరోవిధంగా గానీ నిరాధార ప్రచారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము. మా స్టేషన్ పరిధిలో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని నిరంతరం మా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూనే ఉంటామని తెలియజేస్తున్నాం. ఈ దాడుల్లో హెచ్సీలు వీర్రాజు ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## తూటి కాడ కషాయంతో సుడి దోమ నివారణ




**బాడంగి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** బాడంగి మండలం వీర సాగరం యూనిట్ పరిధిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం గూడెపు వలస బాడంగి కోడూరు గ్రామ రైతులకు సుడిదోమ నివారణ కోసం తూటి కాడ కషాయం తయారీ కార్యక్రమం నిర్వహించారు.గూడుపు వలస గ్రామ రైతు కె.నరసింహారాజుకు 15 లీటర్లు, కోడూరు గ్రామ రైతు ఎం. తౌడుకు 20 లీటర్లు, బాడంగి గ్రామ రైతు కె.అప్పలస్వామికి 30 లీటర్ల తూటి కాడ కషాయం తయారు చేయడం జరిగింది. 15 లీటర్ల ఆవు మూత్రములో 10 కిలోల తూటి కాడ ఆకులను వేసి ఐదు పొంగులు వచ్చే వరకు మరగబెట్టాలి100 లీటర్ల నీటిలో 6 లీటర్ల తూటి కాడ కషాయం కలిపి పిచికారీ చేయాలి.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసీఆర్‌పీఎస్ సభ్యులు కె. విశ్వనాథరాజు, పి.బాలరాజు, టి.రామలక్ష్మి, ఎం.సుభద్రతో పాటు మూడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బడ్డుకొండకు కృతజ్ఞతలు తెలిపిన దవళ



**నెల్లిమర్ల, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** ఇటీవల వైఎస్ఆర్ సిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన ధవళ లక్ష్మణరావు మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడుని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు ఈ పదవి ఇచ్చినందకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాటం చేయడంతో పాటు, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండను కలిసిన వారిలో జెడ్పీటీసీ, వైసిపి మండల అధ్యక్షులు గదల సన్యాసి నాయుడు ఉన్నారు.

## బాలికల అభ్యున్నతి విద్య ద్వారానే సాధ్యం



**బొబ్బిలి, అక్టోబర్ 11: మేజర్ న్యూస్ :** బాలికల భవిష్యత్ వారి అభ్యున్నతి విద్యాద్వారానే సాధ్యమని, బాలికలు విద్యావకాశాలు అంది పుచ్చుకునేల వారిని ప్రోత్సహించాలని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ నేపథ్యంలో శనివారం ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్న సంచార జాతుల కుటుంబాలకు చెందిన బాలికలకు ,వారి తల్లితండ్రులకు బాలికల చదువు భవిష్యత్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా బాలిక దినోత్సవ గోడ పత్రికలను ప్రదర్శించారు. చదువుకోవడం పిల్లల హక్కని వారిని చదివించటం తల్లిదండ్రుల బాధ్యతని అన్నారు. స్వాతంత్ర్యం పొందుకొని ఏళ్ళు గడుస్తున్నా ఇంకా పూర్తి స్థాయిలో బాలికలకు చదువు అందటం లేదన్నారు. బాలికలు విద్యావంతులు కాలేక పోతే సమాజం అభివృద్ధి చెందదని అన్నారు. అలాగే సమాజం బాలిక ల హక్కులను పరిరక్షించాలన్నారు. వారిపై లైంగిక వేధింపులు ఆపాలన్నారు. ఆడబిడ్డను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం చదువునిద్దాం అని పిలుపునిచ్చారు. వీరితో పాటు సమాజ సేవకులు జగదీష్, తల్లులు, బాలికలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం.. నిర్మూలన తథ్యం



### – భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రవికుమార్

**భోగాపురం, అక్టోబర్ 11: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమలులో వచ్చిన తర్వాత నాసిరక మద్యాన్ని పూర్తిగా నిలుపుదల చేసామని, తమ శాఖ పనిచేస్తుందని భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రవికుమార్ సూచించారు. శనివారం భోగాపురం ఎక్సైజ్ పరిధిలో ఉన్న మద్యం దుకాణాలను విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ నాలుగు విభాగాలుగా వెళ్లి తనిఖీలు ముమ్మరం చేశారు. మద్యం బ్రాండ్లను స్పాట్ కెమికల్ టెస్ట్ నిర్వహించి, ప్రమాణాలకు లోబడి ఉన్నట్లు గుర్తించారు. నివేదికల ఆధారంగా ఏపిఎస్బిసిఎల్ నుంచి సరఫరా అవుతున్న మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్లుగా నిర్ధారణ చేశారు. అక్రమ మద్యం విక్రయాలు గురించి సమాచారాన్ని మాకు వారి సమాచారం గోప్యంగా ఉంచుతూ అక్రమ మద్యం తయారీదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ తనిఖీల్లో ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఇందిరాదేవి, స్టేషన్ ఎస్ఐ వై.చంద్రమోహన్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ ప్రతాప్, రామారావు, రాంబాబు కానిస్టేబుల్స్ సూర్యనారాయణ, ముత్యాలనాయుడులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలపై తప్పుడు ప్రచారం.. వాళ్ళ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

### – మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**విజయనగరం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలపై తప్పుడు ప్రచారం చేస్తున్న నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయం లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. కొంతమంది నాయకులు ర్యాలీలు నిర్వహిస్తూ, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేశారంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు నేను చెప్పేది ఒక్కటే.. మనం దుర్మార్గ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడి, కచ్చితమైన, నిబద్ధత కలిగిన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి ఈ రెండింటినీ సమానంగా చూడగల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, ప్రజలకు నష్టం జరగకుండా, వైద్య సేవలు అందరికీ చేరేలా, విద్యార్థులు మరియు డాక్టర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండే విధంగా ముఖ్యమంత్రి ఈ కొత్త మోడల్‌ను ప్రవేశపెట్టారన్నారు. బొత్స సత్యనారాయణకు తెలుసు విజయనగరంలో మెడికల్ కాలేజ్ ఏ మోడల్‌లో తీసుకువచ్చారో అని, ఇప్పుడు విమర్శలు చేయడం, ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. అమ్మవారి పండగపై బొత్స సత్యనారాయణ అధికారులను నిందించడం సరికాదని, పండగ వైభవంగా జరిగిందని, దీనిని సహించ లేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మూడు రోజుల ముందు మాకు ఆయన షెడ్యూల్ ఇచ్చారని, ఇరవై అయిదు మందికి సరిపడా స్టేజ్ వేశాం.. అయితే యాభైమంది స్టేజ్ పైకి వెళ్తే ఏమవుతుందని ప్రశ్నించారు. బొత్స సత్యనారాయణ అంటే గౌరవం ఉంది.. సుదీర్ఘంగా రాజకీయాలలో ఉన్న నాయకుడు..ఇందులో ఏలాంటి కుట్రా లేదన్నారు. పండగకు హుండీ పెట్టామనడం సరికాదు.. స్వచ్ఛందంగా ఇచ్చిన వారి నుంచే తీసుకున్నామని తెలిపారు. బలవంతపు వసూళ్లు లేవన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు.

# కల్తీ మద్యంతో ప్రభుత్వ సొమ్ముదోపిడి : వైసీపీ



**చీపురుపల్లి అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని టీడీపీ నాయకులతో విక్ర యిస్తూ అడ్డగోలుగా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతుందని వైసీపీ నాయకులు ఆరోపించారు. కూటమి అధికారం చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కల్తీ మద్యం కుటీర పరిశ్రమలా మార్చారని, విశాఖపట్నం, చిత్తూరు, విజయవాడ కేంద్రాలుగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని జిల్లా వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ తదితరులు ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మద్యపానాన్ని నిషేధించాలనే ఉద్దేశ్యం తో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు నిర్వహించి, ధరలు పెంచి అమ్మకాలు చేస్తూ సుమారు 30 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిం చామన్నారు. ఆ సమయంలో కల్తీ మద్యం అమ్ముతున్నారంటూ టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలు వారు మండి పడ్డారు.. వైసీపీ పిలుపుతో ఈనెల 13న చీపురుపల్లి నియోజక వర్గ కేంద్రంలో కల్తీ మద్యంపై చేపట్టిన నిరసన ర్యాలీకి నియోజకవర్గం ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పిటిసిలు, మహిళలు హాజరుకావా లని వారు కోరారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమైన నిరసన కార్యక్రమం చీపురుపల్లి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ మూడు రోడ్ల కూడలి, ఆంజనేయపురం మీదుగా వెళ్ళి స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాల యానికి చేరుకొని వినతి పత్రాన్ని అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు ధన్నాన జనార్ధన, నియోజకవర్గం ఇంటిలెక్చవల్ విభాగం అధ్యక్షులు ఎంవిఎస్ఎన్ రాజు, ముళ్ళు పైడిరాజు, గవిడి సురేష్, రౌతు పైడిరాజు, కర్లపు అది, పతివాడ అఖిల్, సత్యం, రామగురువుల, రాంకీ, బలగ రమేష్, దబ్బాడ ఆనంద్, వెంకీ, మురళీ పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ ఎరువుల వాడకంపై దృష్టిసారించాలి



**రామభద్రపురం, అక్టోబరు 11 (మేజర్ న్యూస్) :** వ్యవసాయ వంటల సాగులో రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకంపై దృష్టిసారించాలని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మా) జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరావు సూచించారు. మండల పరిధిలోని ముచ్చర్లవలస గ్రామంలో శనివారం వరిపంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వరిపంటలో రసాయనిక ఎరువుల వాడకంవలన తెగుళ్ళు, పురుగుల ఉధృతి ఎక క్కవవుతుందన్నారు. రైతులు తగిన యాజమాన్య పద్ధతులు అవలంబించి పంటలు సాగుచేయాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా రసాయనిక ఎరువులు వాడడం వల్ల రైతులు ఆర్థికంగా నష్ట పోవడమే కాకుండా భూసారందెబ్బతింటుందని, పంట ఉత్పత్తిలో నాణ్యత తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయాధికారి అమరా శివ మాట్లాడుతూ ప్రస్తుతం వరిపంటలో ఆకు ఎండు తెగులు, ఆకుముడత తెగులు ఆశిస్తున్నాయని వీటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కనిమెరక శం కరరావు మాట్లాడుతూ రైతులు ఇష్టారాజ్యంగా పురుగు మందులు వాడకుండా వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస రణాధికారి సి.వెంకటరమణ, గ్రామ వ్యవసాయ సహాయకులు బి. రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## రంగరాయపురంలో జోరుగా సాగుతున్న శ్రీ సీతారామ ఉత్సవ విగ్రహావిష్కర

# చిదంబర ఆలయ శిఖర యంత్ర పూర్ణ కలస ఏర్పాట్లు



**లక్కవరపు కోట, అక్టోబర్ 11 (మేజర్ న్యూస్) :** మండలం లోని రంగరాయపురం గ్రామం లో గల శ్రీ సీతారామల పురాతన ఆలయ పునరుద్దరణ అలాగే ఉత్సవ విగ్రహ ప్రతిష్ట అలాగే ఇదే గ్రామం లో గల చిదంబరం స్వామి ఆలయం శిఖర యంత్ర పూర్ణ కలస స్థాపన కి సంబందించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ నెల 13 వ తేది నుంచి 15 వ తేది వరకు ఈ సందర్బంగా వివిధ పూజలు హెూమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ కమిటీ చైర్మన్ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు తెలిపారు 13 వ తేది న అఖండ దీపారాధన విగ్నేశ్వర పూజ పుణ్య హావచనం తదితర కార్యక్రమాలు వేద పండితుల నిర్వహించడం జరుగుతుంది అని 14 వ తేది క్షిరాది వాసం జలాది వాసం ధాన్యాది వాసం సకల దేవతా మండపారాదన విశేష హెూమం నిర్వహించడం జరుగుతుంది ఆనందా శ్రమ పీటాదిపతి స్వామి శ్రీనివాసనంద సరస్వతి వారిచే ప్రవచనం సాయంత్రం ఉంటుంది అని అని 15 వ తేది ఉదయం 7 గంటల నుంచి సకల దేవత పునః పూజలు శ్రీ సీతారామ ఉత్సావ విగ్రహ ఆవిష్కరణ శ్రీ చిదంబర స్వామి ఆలయ శిఖర యంత్ర పూర్ణ కలస స్థాపన పూర్ణహుతి శ్రీ సీతారామ శాంతి కళ్యాణము వేద స్వస్తి అలాగే అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తదితరులు పాల్గొంటారు అని గ్రామస్తులు యువత దాతలు ఈ కార్యక్రమం లో తమ వంతు భూమిక పోసిస్తున్నారు అని వారికీ ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్బంగా ఊరంతా సందడి వాతావరణం నెలకొంది

## 13న విద్యుత్ ఉద్యోగుల ఛలో విజయవాడ





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 11: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ మూడో దశ పోరాటంలో భాగంగా ఈ నెల 13న ఛలో విజయవాడ మహా ధర్నాకి విజయనగరం, పార్వతీపురం మన్యం సర్కిల్ నుండి వందలాది మంది ఉద్యోగులు తమ విధులకు స్వచ్ఛందంగాగా సామూహిక సెలవులు పెట్టి బయలుదేరుతున్నారు. న్యాయమైన దీర్ఘకాలిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ట్రాన్స్కో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుంది. అనేక దఫాలుగా జరిగిన చర్చల్లో పురోగతి లేదు. గత్యంతరం లేని పరిస్థితిలో 13న ఛలో విజయవాడ, 14న వర్క్ టు రూల్,15 వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు సిద్ధమని విద్యుత్ జెఎసి పిలుపు నిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ట్రాన్స్కో మేనేజ్మెంట్, విద్యుత్ ఉద్యోగుల జెఎసితో చర్చలు ఏర్పాటు చేసి న్యాయమైన విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని విజయనగరం జిల్లా విద్యుత్ ఉద్యోగుల జెఎసి చైర్మన్ సురగాల లక్ష్మణ్,కన్వీనర్ శ్రీ బండారు రాజేష్ కుమార్, కో చైర్మన్ పప్పల అప్పలస్వామి నాయుడు,వైస్ చైర్మన్ మందపల్లి నిర్మలమూర్తి, బి సి ఉద్యోగుల నాయకులు రంకాన అప్పల నాయుడు, కెవివి సత్యనారాయణ, పూసపాటి సీతారామరాజు పాల్గొన్నారు.

# బొబ్బిలి తెర్లాం రోడ్డుకు శంకుస్థాపన ఎట్టకేలకు మోక్షం

## - రూ.4.5 కోట్ల నిధులతో రోడ్డు పనులు ప్రారంభిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** మండలంలోని బొబ్బిలి తెర్లాం రోడ్డుకు మోక్షం లభించిందని చెప్పవచ్చు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) శంఖు స్థాపన చేసారు. ఈ మేరకు ఎస్.ఏ.ఎస్.సి.ఐ నిధుల నుండి రూ.4 5 కోట్లు మంజూరైన ఈ ప్రాజెక్ట్ పనులు త్వరలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని వృధా చేసినప్పటికీ శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామాన్ని ప్రధాన రహదారులతో అనుసంధానం చేసే దిశగా కృషి చేస్తానని చెప్పారు. బుడా చైర్మెన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు రహదారులు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు బుడా చైర్మెన్ లు గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండల అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, అలజంగి మాజీ సర్పంచ్ సూర్యనారాయణ బాడంగి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు,పాల్తేరు పిఎసిఎస్ చైర్మెన్ మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ్ నాయుడు, సర్పంచ్,యు. సత్యనారాయణ కె.రమేష్ ఎల్.ఈశ్వరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆర్&బీ అధికారులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గవాయిపై దాడి చేసిన నింధితుడిని కఠినంగా శిక్షించాలి

**రామభద్రపురం, అక్టోబరు 11 (మేజర్ న్యూస్) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడిచేసిన నింధితులను తీవ్రంగా శిక్షించాలిన సీపీఎం మండల కార్యదర్శి బలసా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపైనే దాడిచేయడమంటే రాజ్యాంగంపైనే దాడిచేసినట్లుని అన్నారు. దేశంలో మతోన్మాధుల అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లు తగ్గించినట్టు ప్రచారం చేస్తుందే తప్పా ఆచరణలో అమలు కాలేదని ఆరోపించారు. నిత్యవసర ధరల్లో ఇప్పటికీ ఎటువంటి మార్పులు రాలేదని తెలిపారు. ఈ సమావేశంలో శాఖా కార్యదర్శి లెంక ఎర్రంనాయుడు పాల్గొన్నారు.

# అతను ఒక వ్యక్తీ కాదు..శక్తి..!

### పాఠశాలల పనితీరుపై నిరంతర ప్రయాణం
### ఉపాధ్యాయులు హాజరు కాకముందే అక్కడికి ప్రత్యక్షం
### జిల్లా విద్యా శాఖాధికారి తో ప్రశంసల పర్వం



**తెర్లాం, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** అతని పేరు జె. త్రినాథ రావు.. తె ర్లాం మండల విద్యాశాఖాధికారి గా బాధ్యతలు చేపట్టి ఉపాధ్యాయులను పరుగులు తీయిస్తున్న అభే ద్యుడు.. అతని పనితీరు చూసి మండల ప్రజలు ఆతని సేవలను కో నియాడక తప్పదు. పాఠశాల పనివేల కు ముందే ఆ పాఠశాల ఆవరణలో ప్రార్ధనకు హాజరు కావడం విశేషం. అలాగే పాఠశాల పనితీరు విద్యార్థులలో నైపుణ్యత ఉపాధ్యాయుల హాజరు మరుగుదొడ్ల నిర్వహణ ఇలా అన్ని రకాల పనులపైన దృష్టి సారించి పాఠశాల అభివృద్ధి పథంలో నడవాలన్న భావనతో అతను శ్రమిస్తున్న తీరు వర్ణనాతీతం. ఇటీవల డీఎస్సీ. అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసి వారికి అమరావతిలో శిక్షణా కార్యక్రమాలను విజయ వంతంగా ముగించుకొని వచ్చిన అతనిని జిల్లా విద్యాశాఖాధికారి వారి బృందం ఘనంగా సన్మానించడం అతనికి ఓ చిరు కానుకగా భావించక తప్పదు.. మరి..ముమ్ముందు ఇలా మరెన్నో సన్మాన సత్కారాలు అందుకోవాలని ఉపాధ్యాయ గుండెల్లో నిదుర పోవాలని ఆశిద్దాం.

## బాధితులుకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### 18 నెలల్లో రెండు కోట్లు పంపిణీ : మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** పేద బడుగు బలహీన వర్గాల అనారోగ్య బాధితుల కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా ఉంటుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గడిచిన 18 నెలల కాలంలో నియోజకవర్గంలో అనారోగ్య బాధిత కుటుంబాలకు సుమారు రెండు కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమంతోపాటు అభివృద్ధికి సీఎం చంద్ర బాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా కార్యకర్తల సంక్షేమానికి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయనున్నారన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్య బాధిత 10 కుటుంబాల సభ్యులుకు ఆరు లక్షల 42వేల 308 రూపాయల చెక్కులను అందజేశారు. దత్తి రాజేరు మండలం పెదమానాపురం గ్రామానికి చెందిన గంట రవికుమార్ మృతి చెందడంతో భార్య జ్యోతి కి ఒక లక్ష ఐదువేల 547 రూపాయలు, పత్తికాయల సూరమ్మకు 60వేలు, తాడేంద్రవలస గ్రామానికి చెందిన పూడి సత్యనారాయణకు 56,309 రూపాయలు, చినకాద గ్రామానికి చెందిన దూలి అప్పన్న కు 30 వేల రూపాయలు, మరడాం గ్రామానికి చెందిన కుప్ప శ్రీనివాసరావుకు 86,358 రూపాయలు, ఇంగిలాపల్లి గ్రామానికి చెందిన గాడి అప్పలనాయుడు కు 50వేల 227 రూపాయలు, గజపతినగరం మండలం కెంగువ గ్రామానికి చెందిన మండల రాములమ్మ 66,883 రూపాయలు, గంట్యాడకు చెందిన మండపేట రామచంద్ర రాజు 40 వేల రూపాయలు, జామి మండలం సోమయాజి పాలెం గ్రామానికి చెందిన రాయి వరపు అప్పారావు కు 40 వేల రూపాయలు, అన్నమరాజుపేట అమరాపు అజయ్ కు106984 రూపాయలు చెక్కులను అందజేశారు.

# జీఎస్‌టి తగ్గింపు సామాన్యులకు గొప్ప వరం

## జీఎస్‌టితో కలిగే లబ్దిని ప్రజలకు వివరించాలి : మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు మరియు సేవల పన్ను (జి ఎస్ టి) తగ్గింపు సామాన్య ప్రజలకు గొప్ప వరమని మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో సూపర్ జీఎస్ టి... సూప ర్ సేవింగ్స్ కార్యక్రమం విజయవం తానికి సంబంధించి ఎంపీపీ రామా రావు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.జి ఎస్ టి తగ్గింపుపై ప్రతీ కుటుంబానికి కలిగే లబ్దిపై ప్రజలకు వివరించడం జరుగుతుం దని పేర్కొన్నారు.గతంలో వ్యాట్, సేల్స్ ,సెంట్రల్ సహా అనేక రకాల పనులు ఉండేవని అయితే వాటిని రెండు విభాగాలుగా విభజించి పన్నుల భారాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తగ్గిం చారని వెల్లడించారు.ఈబృహత్తర కార్యక్రమము తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యంగల ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని ఎంపీపీ రామారావు తెలిపారు. గతంలో ఉన్న ఇరవై ఎనిమిది శాతం, అదే విధంగా పద్దెనిమిది శాతం ఉన్న పన్నులను ఐదు శాతానికి తగ్గించడం జరిగిందని,మరి కొన్ని వస్తువు లపై పన్నులను పూర్తిగా తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభు త్వం చేపట్టిన ఈకార్యక్రమం ద్వారా పేదలకు ఎంతో మేలు చేకూరిందని చెప్పారు. ఈఅవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండలంలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిం చడంతో పాటు ప్రచారం నిర్వహించి విజయవంతం చేయా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ రామారావు వెల్లడించారు. అవగాహన సదస్సులను పగడ్బం దీగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా నియమించిన మండలస్థాయి అధికా రులు కార్యక్రమం విజయవంతంకు తగు చర్య లు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. జీఎస్‌టి 2.0 కింద ప్రజలకు కలిగే ప్రయోజనాల అవగా హన కార్యక్ర మాల నిర్వహణపై ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకు లపై జీఎస్టీ తగ్గింపుతో ప్రజ లకు ఏమేర లబ్ది చేకూరనుందో ప్రతీ కుటుంబానికి తెలియజేయడం జరు గుతుందన్నారు.ఇందులో భాగంగా ఇంటింటికీ సంక్షేమ ఫలాలు పేరుతో నిత్యావసర సరుకులు, మందులు, విద్య, స్టేషనరి, వస్త్రాలు, క్రీడా సామాగ్రి, రవాణా కొనుగోళ్ల ద్వారా కలిగే లబ్దిని గ్రామ స్థాయిలో మహి ళా సంఘాల సభ్యులు, అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని ఎంపీపీ రామారావు కోరారు.

# బాల్య వివాహాలు నిరోధించాలి : ఎంపీడీవో ఎన్.అర్జునరావు

## కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం - విజేతలకు బహుమతులు ప్రధానం





**మక్కువ, అక్టోబర్ 11, (మేజర్ న్యూస్) :** బాల్య వివాహాలు నిరోధించి, బాలికల ఉన్నతకి కృషి చేయాలని మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలో కాశీ పట్టణంలో గల కేజీబీవీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో, ఎన్ అర్జునరావు మాట్లాడుతూ.. సమాజంలో బాలికల పట్ల వివక్షత పారదొలి, బాల్య వివాహాలు నిరోధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. బాలికలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఎదగాలని సూచించారు. బాలికలు ఉన్నత దశకు చేరుకునేందుకు బాలిక దశనుండే కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదిమంది విజేతలకు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ద్వారా బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాశీపట్నం పంచాయతీ సర్పంచ్ ఎస్ చంద్రరరావు, ఎంపీటీసీ కోట జయమ్మ , మండల విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందరరావు తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అలాగే ఐసిడిఎస్, సూపర్ వైసర్స్ పి.రాజశ్రీ , బి.విజయలక్ష్మి, టి.రమణమ్మతో పాటు కాశీపట్నం సచివాలయం పరిధిలో గల అంగన్వాడీ టీచర్స్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత



**సీతానగరం అక్టోబర్ 11 మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 8.9.10 తేదీలలో రాజా కాలేజీలో జరిగిన మెగా ఈవెంట్‌లో వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఇల్లా ప్రసనలక్ష్మి చేతుల మీద బహుమతులు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఇదే పాఠశాలలో చదివిన ప్రదీప్ నాయుడు శ్రీహరికోటలో సైంటిస్ట్‌గా వెళ్లారని ఆయనకు ఆమెతో పాటు ఉపాధ్యాయులు జి.నాగరాజు, డి.రామారావుతో పాటు పలువురు ఉపాధ్యాయులు సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాఖ్యానం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు

## దేవస్థానం ఈవో వి.వి.సూర్యనారాయణ

## హుండీలు లెక్కింపులో భక్తులు,సేవకులు పాల్గొనాలి



**గరుగుబిల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగావళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వరస్వామి మరియు కోదండ రామస్వామి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమంను ఆదివారం చేపట్టనున్నామని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు శనివారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు.శ్రీవెంకటేశ్వర స్వామి మరియు శ్రీకోదండరామ స్వామి ఆలయాల్లోని హుండీల్లో భక్తులు కానుకల రూపంలో నుంచి వచ్చిన ఆదాయంను లెక్కింపు చేపట్టనున్నామని పేర్కొన్నారు. గ్రామపెద్దలు,దేవా దాయశాఖ అధికారులు, ట్రస్టు సభ్యులు సమక్షంలో తెరిచి లెక్కించడం జరుగు తుందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి.వి.సూర్యనారాయణ తెలిపారు. హుండీలు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనే భక్తులు మరియు సేవకులు తప్పనిసరిగా తెల్లని పంచె మరియు తెల్లని బని యన్ ధరించి పాల్గొనాల్సి ఉందని పేర్కొన్నారు.

# ఇస్రో క్విజ్ పోటీల్లో మక్కువ విద్యార్థుల ప్రతిభ

## అభినందించిన పాఠశాల అధ్యాపక బృందం



**మక్కువ, అక్టోబర్ 11, (మేజర్ న్యూస్) :** ఇస్రో సమస్థ ఆధ్వర్యంలో బొబ్బిలిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. శుక్రవారం నాడు బొబ్బిలి ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు కాలేజీలో ఇస్రో సంస్థ "వర్ద్ స్పేస్ వీక్ " అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలకు ఉమ్మడి విజయనగరం జిల్లాల నుండి 85 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎల్ సౌమ్య సాయి, ఎంరేష్మ శ్రీ, ఆర్.నారాయణరావు, కె.శిరీష, ఎస్ రాజేష్ ద్వితీయ బహుమతి సాధించారు. అలాగే ఇదే పాఠశాల చదువుతున్న రుగడ హర్షిత, చిత్రలేఖనం పోటీల్లో మూడవ స్థానం సాధించారు. ఇస్రో సంస్థ నిర్వహించిన పోటీల్లో విజేతరగా నిలిచి పాఠశాల పేరును దశదిశల వ్యాపింప చేసిన విద్యార్థులకు మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.రోజా రాణితో పాటు సహసర ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

# పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

## స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన ఎంపీపీ ఉరిటి రామారావు

## రాష్ట్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 9,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను అందజేయడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నా రు.మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను శనివారం మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమా వేశంలో ఎంపీపీ రామారావు మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టడం జరి గిందన్నారు.పౌరసర ఫరాల వ్యవస్థ లో పారదర్శకంగా ఉండేందుకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డు లను ప్రభుత్వం అందజేయడం జరి గిందని తెలిపారు.రేషన్ కార్డుల వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పని చేయడం జరుగుతుందని పేర్కొన్నా రు. ప్రజా పంపిణీ వ్యవస్థను పగడ్బందీగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షే మంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆదిశగా రాష్ట్రంలో పాలన సాగుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ నాయకులు అక్కేన సింహాచలంనాయుడు, తూముల చంద్రశేఖర్, గ్రామ రెవిన్యూ అధికారి కె రాఘవరావు, అక్కేన నారాయణ రావు, ఏగిరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రావివలసలో కిషోరి వికాసం సందర్భంగా ఆటల పోటీలు

### జడ్పీహైస్కూల్లో విద్యార్థులకు ఆటలు పోటీలు : సూపర్వైజర్ లక్ష్మి



**గరుగుబిల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** కిషోర్ వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని కొమరాడ ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రావివలస సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మీ అన్నారు.మండల రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోరీ వికాసం కార్యక్రమంలో భాగం గా శనివారం కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలతోపాటు ఆటల పోటీలను నిర్వహించారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రైతు లక్ష్మీ మాట్లాడుతూ రక్తహీనత నివారణే ధ్యేయంగా కిషోర్ బాలికలకు అంగ న్వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహార మును అందజేయడం జరుగుతుంద న్నారు.11 నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరు గుపరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని సూపర్వైజర్ లక్ష్మీ పేర్కొన్నారు.అదే విధంగా కిశోరీ వికాసం కార్యక్రమంలో భాగంగా ఐసి డిఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమా లను నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు హైమావతి, పార్వతి, మంగమ్మ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి పార్కు సుందరీకరణ పనులను పర్యవేక్షించిన జేసీ

### ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు సలహాలు అందజేత





**గరుగుబిల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తోటపల్లి పార్కు సుందరీకరణ పనులను సంయుక్త కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి పర్యవేక్షించారు. మండల పరిధిలోని తోటపల్లి బ్యారేజ్ వద్ద గల ఐటీడిఏ పార్కు పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సంయుక్త కలెక్టర్ శనివారం పరిశీలించారు.పార్కు పనులు మరింత వేగవంతం కావాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. పిల్లలు ఆడుకునే ఆట పరికరాల సామాగ్రిని స్వయంగా పరిశీలించారు. పార్కు ఆహ్లాదకరంగా, సుందరంగా కనిపించేలా అభివృద్ధి పనులను చేపట్టాలని, జంగిల్ క్లియరెన్స్ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్తీకమాసం నాటికి పార్కు పనులు పూర్తి చేసి సిద్ధం చేయాలని అధికారులకు పలు సూచనలు చేస్తూ, మార్గదర్శకాలను జారీ చేశారు.ఈపర్యటనలో తోటపల్లి కార్యనిర్వాహక ఇంజనీరు తిరుపతిరావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



**సీతానగరం, అక్టోబర్ 11 మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సీతానగరం మండలం జోగంపేట కె.జి.బి.వి పాఠశాలలో శనివారం ఘనంగా కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ "ఆడపిల్లల రక్షణ, విద్య, బాల్యవివాహాల నిర్మూలన, పోక్స్ చట్టం, గృహహింస చట్టం వంటి అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. సమాజంలో ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించడం మనందరి బాధ్యత" అని అన్నారు. యం.ఇ.ఓ.-1 మువ్వల వెంకటరమణ మాట్లాడుతూ ఆడపిల్లల భద్రత, బాలల హక్కులు, రక్షణపై అవగాహన కల్పించారు.

ఐసీడీఎస్ సూపర్వైజర్ సురేఖ మాట్లాడుతూ "బ్యాడ్ టచ్-గుడ్ టచ్" గురించి వివరించి, సమాజంలో మానవత్వం నెలకొల్పి బాలల భవిష్యత్తు నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కె.జి.బి.వి ప్రిన్సిపల్ జె .సంధ్య మాట్లాడుతూ ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు వారి సాధికారతలోనే ఉందని, ప్రతి బాలిక తన అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ పల్లవి మాట్లాడుతూ "ఆడపిల్లల అభివృద్ధి వారి చేతుల్లోనే ఉంది. ధైర్యంగా ముందుకు సాగాలి" అన్నారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ తాడ్డి పైడిపునాయుడు ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటు చేసి, ఆడపిల్లల హక్కులపై ర్యాలీ నిర్వహించారు.

అనంతరం జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆటలు,వ్యాసరచన, డిబేట్లు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రేవతి గారు ప్రవీనా పాఠశాల సిబ్బంది, సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బలిజిపేటలో మాజీ ఎమ్మెల్యే అలజంగి సారధ్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం



**బలిజిపేట అక్టోబర్ 11 'మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పార్వతీపురం నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతుంది. రెండవ రోజు కార్యక్ర మంలో భాగంగా బలిజిపేట మండలం పెద్దింపేట గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే గ్రామ ప్రజా ప్రతినిదులు సమక్షంలో గ్రామ ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది. పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ వైద్యం, విద్యను దూరం చేయొద్దని గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాలను అన్నింటికి కూడా ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేట్ ఫలం చేయకుండా ప్రభుత్వం ఆధీనంలోనే నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తద్వారా పేద వర్గాలకు ఉన్నత విద్యను అందివ్వడంతో పాటు ఉచిత వైద్యాన్ని కూడా అందించినట్లు అవుతుందని ఆ ఉద్దేశంతోనే గత ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలను చేపట్టడమే కాకుండా అందులో ఇప్పటికే 5 వైద్య కళాశాలలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ ఐతే మిగతావి ప్రైవేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుంది తద్వారా పెద్ద మొత్తంలో అవినీతికి తలుపులు తెరుస్తుంది అని అది ఎంతవరకు రాష్ట్ర ప్రజలు హర్షించరని అందుకు ఈ రాష్ట్రంలో ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్యే పెద్దింపేట గ్రామం ప్రజలకు తెలియచేస్తూ వారి వద్దనుంచి సంతకాలు సేకరణ చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక సర్పంచ్ అలజంగి జయప్రకాష్, ఎంపిటిసి ముదిలీ సాంబమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, జడ్పిటిసి అలజంగి రవికుమార్, జిల్లా పార్టీ కార్యదర్శి కురిటి మోహనరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామ పంచాయతీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్య ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆమదాలవలస మాజీ ఎమ్మెల్యే పైడి శ్రీరామూర్తి కుమారుడు పైడి సత్యప్రసాద్ అనారోగ్యంతో ఢిల్లీలో మృతి చెందారు. ఆయన మృతదేహం శనివారం పాలకొండ తన నివాసానికి తీసుకొని వచ్చారు ఈ వార్త తెలుసుకున్న మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పాలకొండ లో ఆయన నివాసానికి వెళ్లి మృత దేహం మీద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఆయన సత్ప్రవర్తన అందరికీ ఆదర్శప్రాయాలని ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని ఆయన అన్నారు.సత్య ప్రసాద్ గతంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్గా పని చేశారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిసిసి మెంబర్గా పని చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర్జ జడ్పిటిసి బెజ్జిపురపు రామారావు రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రెటరీ వావిలి పెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.



## బక్కపేటలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**సీతానగరం, అక్టోబర్ 11 మేజర్ న్యూస్ :** మండల బక్క పేట ఎంపీపీ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాలికల యొక్క సర్వతో ముఖా భృతికి అందరూ కృషి చేయాలని సూచించారు. బాలికల ఎడల వివక్షత చూపించ కుండా వారికి విద్య, ఉపాధి, సమాజక భద్రత. కల్పించవలసిన బాధ్యత సమాజ బాధ్యతని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించి అనంతరం స్వీట్లు అందించారు.

# ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన

### : స్టేట్ ఆఫీసర్. కల్పన

**పెదబయలు, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఈనెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు విడతలవారీగా ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్న శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా అమరావతి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అసిస్టెంట్ మోనిటరింగ్ ఆఫీసర్. కల్పన ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని చివరి రోజు శనివారం . ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు. ప్రతి గిరిజన విద్యార్థికి తెలుగులో చదవడం రాయడం. గణితంలో చతుర్విధ ప్రక్రియలు కచ్చితంగా ప్రతి విద్యార్థికు. నేర్పించాలని. సూచించారు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేస్తూ విద్యా బోధన చేయాలని కోరారు. విద్యా సంబంధిత అంశాలలో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నప్పటికీ. నాణ్యమైన విద్య తో పాటు ప్రతి విద్యార్థికి ఆశించిన స్థాయిలో విద్య అందించడం లేదని



మండిపడ్డారు కావున ఉపాధ్యాయులందరూ బాధ్యతగా. ప్రతి విద్యార్థికు తెలుగు గణితము. ఆంగ్లం. సబ్జెక్టులలో పట్టు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు. డి ఆర్ పి లు. సమగ్ర శిక్ష సిబ్బంది..ప్రదం టీం. మరియు ఉపాధ్యాయులందరూ పాల్గ.

# విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంచాలి

**అరకులోయ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో కనీస అభ్యాసనా సామర్థ్యాలను పెంచాలని ఉపాధ్యాయులకు అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీరావు సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన కోసం ప్రభుత్వం టీచింగ్ ఎట్ రీడింగ్,లెవెల్ పై ఉపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు భవనంలో నిర్వహించిన శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు స్పష్టంగా తెలుగు భాష చదవడం,రాయడం,గణితం చతుర్వేద ప్రక్రియలలో రాణించే విధంగా విద్యా బోధన చేయాలన్నారు. గిరిజన విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకే ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించినట్టు ఆయన చెప్పారు. అరకులోయ మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు బోధించే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. ఈనెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు శిక్షణ పొందిన 320 మంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో సామర్థ్యాల ఆధారిత బోధన చేయాలని,జ్ఞాన ధార,ఎఫ్ ఎల్ ఎన్ పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. రెండు విడతలుగా నిర్వహించిన ఈ తరల్ శిక్షణా తరగతులు విద్యా బోధనకు



దోహదపడతాయని భావిస్తున్నామని,ఈ శిక్షణా తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగపరచుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ నెంబర్ వన్ అధికారి వంతల.త్రినాధరావు, నెంబర్ 2 మండల విద్యాశాఖ అధికారిణి పి.భారతిరత్నం, మండల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వాసుదేవ్, రమేష్,శ్యాంసుందర్,బలరాం, మాణిక్యం,పద్మ,శిక్షణా తరగతుల పరిశీలకులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా దీపావళి బాణసంచార విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు

### : ఎస్ ఐ కొల్లి రమణ

**పెదబయలు, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో దీపావళి బాణ సంచార మందు గుండు సామాగ్రి అనుమతులు లేకుండా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని ఎస్ ఐ కొల్లి రమణ హెచ్చరించారు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దీపావళి ముందు గుండు సామాగ్రి విక్రాయ దారులపై జిల్లా ఎస్పీ సరత్తులు విధించి ఉన్నారని షరతులను తూచా తప్పకుండా పాటించాలని ఎస్సై తెలిపారు అనుమతులు పొందిన విక్రయదారులు ఉన్నత అధికారులు సూచించిన సమయాలలోనే అమ్మకాలు జరపాలన్నారు. బాణాసంచార నిల్వ కేంద్రాలు తయారీగూడాన్లు నిర్దేశించిన ప్రాంతాల దూరంగానే ఉండాలన్నారు. మైనర్ పిల్లలకు బాణ సంచార తయారీ కేంద్రాలలో అమ్మకల దుకాణాలలో పెట్టరాదని సూచించారు, దుకాణాల వద్ద ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరి పాటించాలని కోరారు, విక్రయ కేంద్రాల వద్ద అగ్నిమాపక యంత్రాలు మంచినీరు పొడి ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఉన్నత అధికారులు అనుమతులు పొందకుండా బానసంచార మందు గుండు సామాగ్రి నిలవ ఉంచిన అమ్మకాలు జరిపిన చర్యలకు వెనకాడేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.



# బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలి

### – లంబసింగి గ్రామంలో ర్యాలీ

**చింతపల్లి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ఐ సి డి ఎస్. సూపర్ వైజర్ డి జయ భారతి అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం ను పురస్కరించుకొని చింతపల్లి మండలం లంబసింగి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) లో శనివారం బాలికల సంరక్షణ – బాల్య వివాహాల వలన జరిగే నష్టాలు పై అవగాహన కార్య క్రమం నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడు తూ శారీరకంగా మానసికం గా వచ్చే ఆరోగ్య సమస్యల పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివా హాల వలన జరిగే అనర్థాలపై కూడా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి పెంచు కోవాలని సూచించారు అలాగే ఉన్న త లక్ష్యాలను చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా కృషి చేసినప్పుడే అది సాధ్య పడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం సింహాచలం, కే రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్., కుమారి, బి భవానితో పాటు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# గురునాథ్ రావు సేవలు మరువలేనివి

### : ఎంపీపీ పైలరాజు



**రావిక మతం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఎంపీగా, మంత్రిగా చోడవరం నియోజకవర్గ అభివృద్ధికి స్వర్గీయ గుడివాడ గురునాథరావు ఎనలేని సేవలు అందించారని ఎంపీపీ పైలా రాజు గుర్తు చేసుకున్నారు. మండల కేంద్రం కంచిపాటి జగన్నాథరావు కాంప్లెక్స్ లో గురునాథరావు 70 వ జయంతిని వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఇ. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించి, సేవలను కొనియాడారు.. అనంతరం రోగులకు పాలు పళ్ళు రోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మాజీ జడ్పిటిసి గోవిందరావు, కంచిపాటి జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం

### : పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యే తదితరులు



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పచ్చికూర రాము,వైస్ చైర్మన్ సత్యనారాయణ మరియు 18 మంది డైరెక్టర్లు శనివారం ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, మాజీమంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ,చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ,కార్పొరేషన్ చైర్మన్లు పీలా గోవింద్ సత్యనారాయణ ,బత్తుల తాతయ్య బాబు, మల్ల సురేంద్ర , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ , అనకాపల్లి నియోజకవర్గ కూటమి నాయకులు తో పాటు రైతులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తప్పిపోయిన చిన్నారులనుతల్లిదండ్రులకు అప్పగింత

### : ఎస్ ఐ పాపి నాయుడు

**డుంబ్రిగుడ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రులకు ఎస్ ఐ పాపి నాయుడు ఆధ్వర్యంలో అప్పగించారు. వివరాల్లోకి వెళితే చింతపల్లి మండలానికి చెందిన ఇద్దరు చిన్నారులు అరకులోయ ఏపీ ఆర్ పాఠశాలలో నుండి తప్పిపోయారు. తప్పిపోయిన ఇద్దరు చిన్నారులు మండల కేంద్రంలో ఉండటం వల్ల స్థానిక పోలీసులు ఇద్దరు చిన్నారులను వారి వివరాలు తీసుకొని వారి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి శనివారం పోలీస్ శాఖ కార్యాలయంలో చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై పాపి నాయుడు అన్నారు.



# రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది..



**- వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడు**

**శ్రీకాకుళం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని , కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కార్ రైతులకు మేలు చేసే కార్యక్రమాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం గుంటూరు లోని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కృష్ణా అడిటోరియంలో న్యూఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్రమోదీ పీఎం ధన్ - ధాన్య కృషి యోజన మరియు పప్పు ధాన్య ఆత్మ నిర్భరత మిషన్ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య యోజన రైతుల ఆర్థిక శక్తివంతతకు దారితీస్తుందని, పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రోటీన్ భద్రతలో స్వయం సమృద్ధి దిశగా పెద్ద అడుగు అని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా రూ. 42,000 కోట్లు విలువైన వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక తదితర అనుబంధ రంగాలకు చెందిన ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పీఎం ధన్ - ధాన్య కృషి యోజన ద్వారా దేశంలో 100 జిల్లాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి రైతులకు కేంద్ర ప్రభుత్వం 30 పథకాల ద్వారా ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, పంటల వైవిధ్యంతో రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యం అని, ప్రధాని మోదీ దృష్టిలో ప్రతి రైతు సమృద్ధి భవిష్యత్తు చిహ్నం అని చెప్పారు. పీఎం ధన్ - ధాన్య కృషి యోజనలో రాష్ట్రంలో ఎంపికైన అల్లూరి సీతారామరాజు, అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య జిల్లాలలో రానున్న ఆరు సంవత్సరాలు అవస్థాపన సౌకర్యాలపై దృష్టిపెట్టి వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పత్తుల పెంపు, నాణ్యతపై దృష్టి, పంట అనంతరం నష్టాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా వివిధ పథకాల ద్వారా ప్రోత్సాహం అందిస్తారు అన్నారు. పప్పు ధాన్యాల ఉత్పత్తి-ఉత్పాదక పెంచటంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటారు అని తెలిపారు. దేశంలో ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆహార అలవాట్లు మారిన నేపథ్యంలో ప్రోటీన్ తో కూడిన పప్పు ధాన్యాలను ప్రజలకు అందచేయటానికి పప్పుధాన్యాల మిషన్ ద్వారా పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించనున్నారన్నారు.

**చివర గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

రైతులు సాగుచేసిన పప్పు ధాన్యాలను చివర గింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అధిక దిగుబడి విత్తనాలు, ఆధునిక సాంకేతిక సాయం, మార్కెట్ అనుసంధానం లభించనుందని అన్నారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలనే సంకల్పంతో ఈ పథకాలు ప్రారంభించారని తెలిపారు. పంట నష్టాలకు భరోసా %-% మార్కెట్ సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులను ఆనందంగా ఉంచడానికి అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ముందుకు వెళుతున్నాం అన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని బర్లీ పొగాకును రూ.270 కోట్ల తో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయటం జరిగిందని, మామిడి ,కోకో , ఉల్లి ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసిందన్నారు. రైతుల నుంచి సీసీఐ ద్వారా సక్రమంగా పత్తి కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

**పంటల మార్పుకు రైతులు ముందుకు రావాలి**

రైతులు ఒకే విధమైన పంటలను సాగు చేయకుండా ప్రకృతి సాగు పద్ధతులను అవలంబించాలన్నారు. విదేశాలకు ఎగుమతులకు వీలుగా పంట ఉత్పత్తుల్లో నాణ్యతను పెంపొందించే సాగు విధానాలను పాటించాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అవసరమైన పూర్తి సహాయ సహకారాలను నిరంతరం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలని, ధాన్య పంటలతో పాటు పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాని లక్ష్యం అని మంత్రి అన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, పంటల వైవిధ్యాన్ని పెంచి, ఆదాయాలను రెట్టింపు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు కష్టానికి గౌరవం ఇవ్వడం, మార్కెట్ సదుపాయాలు కల్పించడం, పంట నష్టాలకు భరోసా ఇవ్వడం ఇవన్నీ మా ప్రభుత్వ ప్రాధాన్యతలు అని తెలిపారు.

ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు అందించడంతో పాటు సకాలంలో ఎరువులు విత్తనాలను పంపిణీ చేస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు. రైతు కుటుంబ ఆదాయాన్ని రెండింతలు చేసేలా 2047 విజన్ విజన్ లో భాగంగా 360 డిగ్రీలో రైతులకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎక్స్‌అఫిషియో సెక్రటరీ బి రాజశేఖర్, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామంజనేయులు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి డా.ఆర్.శారద జయలక్ష్మి దేవి , పౌర సరఫరాల సంస్థ వీసీ అండ్ యండీ ఎస్.ఢిల్లీ రావు , వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా.మనజీర్ జిలానీ సామూన్ , సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏ.పీ సీడ్స్ డైరెక్టర్ సతీష్ , పీషరీస్ కమిషనర్ రవి శంకర్ నాయక్ , ఆర్ వై ఎస్ ఎస్ సీఈఓ వై.రామారావు , ఉద్యాన శాఖ ఎడిహెచ్ సి.వి. హరినాథ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ జేడీఏ సత్యనారాయణ , ఏ.పి.సి ఎన్ ఎఫ్ పీడీ రాజకుమారి, వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు , ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే అవగాహన సదస్సు



**నరసన్నపేట, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఆడపిల్లని పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం చదవనిద్దాం, ఎదగనిద్దాం అంటూ పోలాకి ఆరోగ్య విస్తరణ అధికారి డా. నల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ బాలిక దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కస్తూరిబా కళాశాల, గంగివలస లో పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో 11 అక్టోబర్ 2025 న గర్ల్ చైల్డ్ డే పురస్కరించుకొని ప్రత్యేకమైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డా. నల్లి రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి, మానవవ్యాధుల పరిశోధకులు మరియు మోటివేషనల్ స్పీకర్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షకులు పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాజరై, ప్రతి సంవత్సరం అక్టోబర్ 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవం గా జరుపుకుంటారనీ.దీనిలో ఆడపిల్లలకు విద్య, ఆరోగ్యం, రక్షణ, అవకాశాలు అందించటం. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం,బేటీ బచావో- బేటీ పడావో అనే సందేశాన్ని సమాజంలో బలంగా ప్రతిధ్వనింపజేయడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. ఆడపిల్లలను పురిట్లోనే చంపేసే సంస్కృతిని విడనాడాలని పిసిపిఎన్డిటిబి ప్రీ కన్సెప్షన్ ప్రీ నేటల్ డిటర్మినేషన్ టెక్నిక్ యాక్ట్ లింగ నిర్ధారణ చట్టం 1994 సఫలీకృతంగా అమలవుతుందని ఇది స్త్రీ పురుష సెక్స్ నిష్పత్తిని సమపాళ్లలో ఉంచగలుగుతుందని తెలిపారు. “ఆడపిల్ల - సమాజానికి మూలాధారం” అనే అంశంపై శాస్త్రీయ దృక్పథంతో హృదయాన్ని హత్తుకునే ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“ఆడపిల్ల పుట్టడం సమాజానికి శుభపరిణామం. ఆమెకు సమాన హక్కులు, సురక్షిత బాల్యం, మరియు నాణ్యమైన విద్య కల్పించడం దేశ అభివృద్ధికి పునాది అని తెలిపారు. ఒక ఆడపిల్ల చదువుకుంటే, ఆమె తరం మారుతుంది, ఆడపిల్ల పాదాలు నేలను తాకినప్పటికీ కలలు ఆకాశాన్ని తాకాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జ్యోతి, పిటి టీచర్ శ్రీమతి ప్రియ, ఉపాధ్యాయులు, మంగం శేఖర్ బాబు, మోహిని లక్ష్మి పర్యవేక్షకులు ఇందిర, పూర్ణ ఇంటర్ విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులు “బేటీ బచావో - బేటీ పడావో” వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఆడ బిడ్డ ఆవశ్యకత గురించి కళాశాల విద్యార్థులు ప్రత్యేకమైన ఆకృతి రూపొందించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతలో గర్ల్ చైల్డ్ హక్కులపై అవగాహన పెంపొందించడమే కాకుండా, లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతకు బలమైన సందేశం అందించబడింది.

## సొంత ఇంటికే కన్నం వేసిన మనవడికి అరదండలు

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**



చెడూ వేషణల కు అలవాటు పడి సొంత ఇంట్లో కన్నం వేసిన యువకుడు అతని స్నేహితులతో కుమ్మక్కై ఇంట్లో చోరికి పాలడ్డాడు..వీరి నుండి బంగారం,నగదు,చాకు తో స్వాధీనం చేసుకున్నారు. సౌత్ క్రైమ్ సబ్ డివిజన్, దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న సంచలన దొంగతనం కేసును క్రైం పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో తన సొంత ఇంట్లోనే దొంగతనం ప్రణాళిక రూపొందించిన యువకుడు సహా మరొక నిందితుడు అరెస్ట్ చేసి, సుమారు రూ. 5 తులాలుబంగారం, 02 వేలు నగదు, 01 చాకు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.దువ్వాడ పోలీసు స్టేషన్ విలేకరుల సమావేశంలో క్రైం పోలీసులు వివరాలు వెల్లడించారు.



## అమృత సంవాద్ కీలక పాత్ర పోషిస్తుంది..



**- ఏడిఆర్ఎం ఇ.శాంతారామ్..**
**- కోరపుట్ ఏడిఆర్ఎం రామారావు..**
**ముఖ్య అతిథిలుగా హాజరు**

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

అభివృద్ధి చెందిన భారతదేశంలో నిర్మించడానికి పౌరులు అందరు సహకరించాలని ఏ.డి.ఆర్.ఎం. ఇ.శాంతారామ్ అన్నారు. విజయనగరం,కోరాపుట్ స్టేషన్లలో నిర్వహించిన అమృత సంవాద్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, వివిధ సంఘాల ప్రతినిధులు, డివిజన్ సీనియర్ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజయనగరం రైల్వే స్టేషన్‌లో, ముఖ్య అతిథిగా ఉన్న ఏడి ఆర్ఎం (ఇన్‌ఫ్రా) ఇ. శాంతారామ్ ప్రయాణికులతో నేరుగా సంభాషించారు. ప్రధానమంత్రి ‘పంచ ప్రాణ్’ దార్శనికత యొక్క ఔచిత్యాన్ని నొక్కిచెప్పారు, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి అమృత కాల సమయంలో పౌరులు చురుకుగా సహకరించాలని కోరారు. స్టేషన్ సౌకర్యాలను అభివృద్ధి చేయడంలో, కొత్త సౌకర్యాలను ప్రవేశపెట్టడంలో అమృత సంవాద్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. కోరాపుట్ రైల్వే స్టేషన్‌లో, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏడిఆర్ఎం (ఆపరేషన్స్) కె. రామారావు ప్రసంగిస్తూ, రైల్వేలు, దాని విలువైన ప్రయాణీకుల మధ్య కమ్యూనికేషన్‌ను బలోపేతం చేయడానికి అమృత్ సంవాద్ ఒక ముఖ్యమైన వేదికను అందిస్తుందని అన్నారు. నిర్మాణాత్మక అభిప్రాయాన్ని, సూచనలను పంచుకోవాలని ఆయన హాజరైన వారిని ప్రోత్సహించారు, మంచి పనిని, మెరుగుదల కోసం ఆలోచనలను గుర్తించడం రైల్వేలను సేవలను మరింత మెరుగుపరచడానికి శక్తివంతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (తూర్పు) సాయిరాజ్, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రిక్ ఇంజనీర్ ఎంఎస్ఎన్ మూర్తి కూడా హాజరయ్యారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారికి తులసీదళార్చన



**విశాఖపట్నం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో శనివారం తులసీదళార్చన ను నిర్వహించారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్రం సమయంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

సూర్య



# ఏయూ న్యాయ కళాశాలలో జస్టిస్ రామస్వామి చిత్రపటం ఆవిష్కరణ

**- చిత్రపటం ఆవిష్కరించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్**
**- ఏయూలో జస్టిస్ కె.రామస్వామి స్మారక ప్రసంగం ఏర్పాటు**




**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వ విద్యాలయంలో సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె. రామస్వామి చిత్రపటాన్ని ఈరోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ఆవిష్కరించారు. అదేవిధంగా గతంలో జస్టిస్ కె. రామస్వామి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పబ్లిక్ పవర్ అండ్ జ్యూడిషియల్ ఫంక్షన్ అనే అంశంపై అందించిన ప్రసంగాన్ని పునర్ ముద్రించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తిత్వం జస్టిస్ కె.రామస్వామి సొంతమని అన్నారు. విద్యార్థి నాయకుడిగా తొలిసారిగా తాను ఆయనను కలిసిన సందర్భం, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ రామస్వామిని ఆహ్వానించి తీసుకువచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం మరో రెండు పర్యాయాలు ఆయనను కలిసిన సందర్భాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. జస్టిస్ రామస్వామి చారిత్రాత్మకమైన తీర్పులు అందించారని చెప్పారు. జస్టిస్ రామస్వామి పేరు మీద వారి కుటుంబ సభ్యులు స్మారక ప్రసంగం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. తమ తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించే విధంగా ఈ స్మారక ప్రసంగం ఏర్పాటు నిలుస్తుందని అన్నారు. ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం. తనకు దైవం ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నానని చెప్పారు. విద్యార్థి నాయకుడిగా ప్రత్యేక న్యాయ కళాశాల ఏర్పాటుకు చేసిన కృషి, న్యాయ కళాశాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును ప్రతిపాదించిన సందర్భాలను, ఏయు న్యాయ కళాశాల విద్యార్థిగా తన కళాశాల రోజులను గుర్తు చేసుకున్నారు. నేడు తాను ఉన్నత స్థానంలో నిలవడానికి తన గురువుల అందించిన అత్యుత్తమ బోధన, మార్గదర్శకం కారణమని చెప్పారు. వారికి ఎల్లప్పుడూ తాను రుణపడి ఉంటానని తనకు విద్యాబుద్ధుల నేర్పిన ఆచార్యులను ఈ సందర్భంగా వేదికపై స్మరించుకున్నారు. ఏయు వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ఎందరో న్యాయ కోవిదులను సమాజానికి అందించిందని చెప్పారు. ఇక్కడ విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదిగిన వారందరూ ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రావడం, విశ్వవిద్యాలయ కార్యక్రమాలలో భాగం కావడం ఎంతో గర్వకారణమని చెప్పారు. చారిత్రాత్మక తీర్పులను అందించి ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న జస్టిస్ కె. రామస్వామి పేరుతో స్మారక ప్రసంగం ఏర్పాటు చేయడం ఎంతో మంచి పరిణామం అని, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను అభినందించారు. న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. సీతామాణిక్యం మాట్లాడుతూ సమానత్వం, న్యాయం కోసం జస్టిస్ రామస్వామి విశేష కృషి చేశారని చెప్పారు. ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి కావడం విద్యాలయానికి ఎంతో గర్వకారణం అని చెప్పారు. న్యాయానికి ప్రతిరూపంగా ఆయన నిలుస్తారని అన్నారు. ఆయన అందించిన పలు చారిత్రాత్మక తీర్పులను ఉదహరిస్తూ ఆయన ప్రత్యేకతను వివరించారు. ఏయూలో స్మారక ప్రసంగం ఏర్పాటు చేయడానికి కృషిచేసి, అవసరమైన నిధులను అందించిన జస్టిస్ రామస్వామి కుమారుడు ఐఏఎస్ అధికారి కె. శ్రీనివాస్ ను అభినందించారు. ముందుగా న్యాయ కళాశాల వద్దనున్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె. రాంబాబు, జస్టిస్ రామస్వామి కుమార్తె డాక్టర్ జయ, కుటుంబ సభ్యులు ఐశ్వర్య, సుభాంగ్ జోషి, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ కళాశాల విశ్రాంత ఆచార్యులు, పరిశోదకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భాగస్వామ్య సదస్సుకు నగరం సుందరీకరణ

**-అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి**
**: నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**





**విశాఖపట్నం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖ వేదికగా జరుగనున్న భాగస్వామ్య సదస్సు కు విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన 3, 5 జోన్ల పరిధిలోని నేషనల్ హైవే, తాటిచెట్లపాలెం , న్యూ కాలనీ రోడ్డు,తెలుగు తల్లి ఫ్లైఓవర్ వంతెన, సంపత్ వినాయక టెంపుల్ రోడ్డు సిరిపురం జంక్షన్ పార్కు హోటల్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో రోడ్లను, ఫుట్ పాత్లు,అభివృద్ధి పరుస్తున్న కూడళ్లను జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో మేయర్ ముందుగా భాగస్వామి సదస్సుకు ఎంతో కాలం లేదని నగరంలో అభివృద్ధి పరుస్తున్న రోడ్లు ,ఫుట్పాతులు, కాలువల పనులు, మరమత్తు పనులను , అందంగా తీర్చిదిద్దుతున్న పెయింటింగు ,లైటింగు ,మొక్కల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు కు మేయర్ ఆదేశించారు. న్యూ కాలనీ రోడ్లో అభివృద్ధి పరుస్తున్న సెంటర్ మీడియను పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని. తెలుగు తల్లి ఫ్లైఓవర్ వంతెనపై ఉన్న హ్యాంగింగ్ మొక్కలను పూర్తిస్థాయిలో అందమైనవి ఏర్పాటు చేయాలని , సంపత్ వినాయక టెంపుల్ రోడ్డులో రెండువైపులా ఉన్న మొక్కలను మరింత అభివృద్ధి పరచాలని, ద్రోణ రాజు సర్కిల్ , సిరిపురం సి ఆర్ ఆర్ రెడ్డి ఐలాండ్ పనులు త్వరగా పూర్తిచేయాలని, సిరిపురం జంక్షన్ ఐలాండ్ చుట్టూ ఎస్ ఎస్ రైలు ఏర్పాటు , పార్కు హోటల్ జంక్షన్ వద్ద ఫుట్పాత్లు , కర్బ్ పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, అలాగే ఏర్పాటు చేస్తున్న ఫౌంటైన్ పనుల వివరాలను అడిగి తెలుసుకుని మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలను చేశారు. ఐలాండ్ లో ఉన్న పూల మొక్కలను సున్నితంగా కత్తిరించాలని స్వయంగా మేయర్ మొక్కలను కత్తిరించి ఉద్యానవన విభాగం వారికి సూచించారు. నగరంలో సెంటర్ మీడియన్ లలో, ఐలాండ్లలో పెంచుతున్న మొక్కలకు నిత్యం సమృద్ధిగా నీటి సరఫరా జరిపి మొక్కలను అందంగా అభివృద్ధి పరచాలని , ఏపీ గ్రీన్ కార్పొరేషన్ అధికారులు జివిఎంసి ఉద్యానవన విభాగం అధికారులు సంయుక్త కార్యాచరణతో రోడ్డుపై పురుపాత్రులపై ఐలాండ్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను చేపట్టాలని మేయర్ వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడిహెచ్ ఎం. దామోదర్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు గంగాధర్ ,శాంతిరాజ్ , డీ ఇ ఇ లు, ఎ ఇ లు,వార్డ్ ఎమినిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య..!



**మధురవాడ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** పీఎంపాలెం ఆర్ హెచ్ కాలనీలో వివాహిత ఉరి వేసుకుని మృతి చెందింది. శనివారం ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని మృతి చెందింది. ఆమె భర్త కరోనా సమయంలో మృతి చెందగా ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటుంది. సుసైడ్ నోట్ రాసి ఉరి వేసుకుని మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పీఎంపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకునే సరికి మృతురాలి బంధువులు ఇంటివద్ద సీపిఆర్ చేసి గాయత్రి ఆసుపత్రి కి తరలించారు. మృతురాలు సోదరి గిడితురి పరమేశ్వరి, ఉషోదయ జంక్షన్, పెదవాల్తైర్ నివాసం ఉంటున్నారని ఆమె పీఎంపాలెం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారని పీఎంపాలెం పోలీసులు తెలిపారు. వివరాలు లోకి వెళ్తే మృతురాలు సప్పా దివ్య భారతి కి బి.శ్రీను అనే ఆటో డ్రైవర్ తో పరిచయం ఏర్పడింది. ఆమె సోదరి అత్తగారు సప్ప నాగమణి, శ్రీను వారి బంధాన్ని బయట పెట్టారు. అనంతరం బి. శ్రీను మరియు అతని సోదరితో కొన్ని వివాదాలు తలెత్తాయి. ఇద్దరి మధ్య వివాదాలు కారణంగా, ఆమె సోదరికి మానసిక వేదనతో బాధపడేది. మృతురాలు అత్త ఇంటినుండి వెళ్లిపోవాలని తీవ్ర ఒత్తిడి చేసిందని అన్నారు. ఈ విషయం పై ఇటీవల పీఎంపాలెం పోలీస్ స్టేషన్ కు వెళ్లారని అన్నారు. అప్పటినుండి మనో వేదనకు గురయ్యి శనివారం ఇంటిలో సుసైడ్ నోట్ రాసి ఇంటిలో ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకుని మృతి చెందిందని తెలిపారు. సుసైడ్ నోట్ లో మృతురాలు కుమారుడు దీక్షిత్ కు నేను చనిపోయాను అనే విషయం అమ్మమ్మ కి వేరే ఎవరి ఫోన్ తో అయ్యిన ఫోన్ చేసి తెలియచేయు అని వారి ఫోన్ నెంబర్ లను రాసి పెట్టి కుమారుడు నిద్రిస్తున్న సమయంలో ఉరి వేసుకుని మృతి చెందినదని పిర్యాదులో పేర్కొన్నారని పీఎంపాలెం పోలీసులు తెలిపారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో శనివారం అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథుల చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాసా ఆచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొరుసు రామలక్ష్మీ, ఉషారాణి,పద్మ, హిమజ, చిట్టమ్మ, లక్ష్మి, కాంతమ్మ, మంగమ్మ ,నాగమణి, పైడమ్మ ,రమ ,కుమారి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## ముఠా కార్మికులతో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు



**గాజువాక, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో ముఠా కార్మికులతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని అన్నారు. కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహమూర్తి, శ్రీను ముఠా కార్మిక సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల భద్రత చాలా అవసరం

- ఏయూ డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ డైరెక్టర్ ఆచార్య ఎ. పల్లవి



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** మహిళల భద్రత చాలా అవసరమని, తమను తాము ఎలా సంరక్షించుకో వల్సిన అవసరం ఉందని ఏయూ డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఎ. పల్లవి అన్నారు. శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని ఏయూ వ్యాయామ విద్యా విభాగం లో వివిధ కళాశాలలకు చెందిన పీడీలు, క్రీడాకారులకు వేధింపులు నివారణ, నిషేధం పై అవగాహన కల్పించారు. బాలికలకు చదువు చాలా అవసరమని, అలాగే హక్కులు పరిరక్షణ తోపాటు ఆరోగ్యం కూడా చాలా అవసరమని తెలిపారు. బాలికలు మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ సాదించినట్లు సెల్ఫ్ డిఫెన్స్ కు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎ ఈసందర్భంగా బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు క్రీడాకారులు దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వీఎంఆర్డీఏ కమిషనర్ కు అభినందనలు



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

వీఎంఆర్డీడీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ గా పనిచేస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా బదిలీ అయిన కె.ఎస్.విశ్వనాథన్ ను పలు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. శుక్రవారం సిరిపురం జంక్షన్ లోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఆయనను కలిసి మాట్లాడారు .గతంలో విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ,జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ , వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ గా అందించిన సేవలను ఆయనతో చర్చించారు. ముఖ్యంగా జాయింట్ కలెక్టర్ గా అస్తవ్యస్తంగా ఉన్న రైతు బజార్లలో లాటరీపై నిజమైన రైతులకు అందే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు .పౌరసరఫరాల శాఖలో అవతవకలపై చర్యలు, ప్రభుత్వ భూముల రక్షణకు తీసుకున్న చర్యలను ఆయనకు గుర్తు చేశారు . గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రతిపాదన ముందుకు వచ్చినప్పుడు 45 ఎకరాలకు పైగా భూములను సేకరించి వారికి స్థలాలు ఇవ్వడం కోసం ప్రభుత్వానికి పంపించిన తొలి ఫైల్ మీదేనని ఆయనకు చెప్పారు.మెట్రోపాలిటన్ కమిషనర్ గా సిరిపురంలో వీఎంఆర్డీఏ డెక్ ,తదితర ప్రాజెక్టులు ,మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలు పారదర్శకంగా స్వీకరణ, కైలాసగిరిపై స్కై పాత్ ఏర్పాటు లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆయన హయాంలోనే పూర్తిగా అవడం అభినందనీయమని ఆయనకు తెలిపారు ముఖ్యంగా సమాచార ,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా నాన్ ఎంప్యానల్ దినపత్రికలకు, 10వేల లోపు సర్కులేషన్ గలిగిన ఎంపేనెల్ దినపత్రికలకు ప్రెస్ అక్రిడేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన దృష్టికి తెచ్చారు .దాంతోపాటు పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల స్థలాలు , మిగతా స్థానిక పత్రికలు కూడా ప్రకటనలు జారీ చేసి సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నిజాయితీ కలిగిన డైనమిక్ అధికారిగా నగర ప్రజలలో తమకు ఎంతో పేరు ఉందని ఆయన దృష్టికి తెచ్చారు . దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలను అధ్యయనం చేసి వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ ఎంప్యానెల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, ఏపీయూ డబ్ల్యూజే జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ .రామచంద్రరావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. చంద్రమోహన్, సీనియర్ జర్నలిస్టులు బాలభాను, దొండా రమేష్, ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్ ,లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్. అబ్బాస్, ఎం .శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# 25వ వార్డులో అభివృద్ధి పనుల శంకుస్థాపన



**అక్కయ్యపాలెం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖ పట్నం నగరంలోని ఉత్తర నియోజకవర్గం, 25వ వార్డు సీతమ్మపేట దుర్గా గణపతి ఆలయం వద్ద 2.80 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్లు, కల్వర్టులు, బీటీ రోడ్లు, అంగన్వాడి కేంద్రంలో టాయిలెట్లు తదితర అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ రావు , ఎమ్మెల్యే , బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు హాజరై శంకుస్థాపన చేసి ప్రజలకు సంక్షేమం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అవసరమైన ప్రాథమిక వసతులు, రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు, అంగన్వాడి సౌకర్యాల అభివృద్ధి ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే దిశగా ఈ పనులు ప్రారంభమయ్యాయని వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ , బీజేపీ నాయకులు శ్యామల దీపికా , సురేష్ బాబు , 25వ వార్డు బీజేపీ, జనసేన, టీడీపీ ప్రముఖ నాయకులు, వార్డు అధ్యక్షులు, మండల అధ్యక్షులు, లొడగల కృష్ణ , కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు మోసాలపై కరపత్రాలు పంపిణీ

- వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు



**ఆరిలోవ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డు, బూత్ నంబర్ 65లో కావ్య హాస్పిటల్ కొండ పైన శనివారం గడప గడపకు బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనక రాజు ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి,ప్రధాన కార్యదర్శులు కంట్రెడ్డి కన్నబాబు మరియు బీటీ నాయుడు ,మహిళ అధ్యక్షురాలు ఇట్ల వరలక్ష్మి ,యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీ రామ్,సోషల్ మీడియా ఇంచార్జ్ రవీంద్ర చౌదరి, ప్రచార విభాగం అధ్యక్షులు రౌతు సంతోష్, ఎస్ సి విభాగం అధ్యక్షులు సాయి, కార్యవర్గ సభ్యులు కె.సంపత్ , ఎస్టీ విభాగం అధ్యక్షురాలు మడకం కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఏంవీపీలో అన్నదానం



(మేజర్ న్యూస్, విశాఖపట్నం)

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎం వి పి కాలనీ సెక్టార్ -9 లోని మువ్వలపాలెం వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కుమారుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర, 18 వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలారావు లు పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి పూజలు చేసి, అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. అదేవిధంగా సాయంత్రం అమ్మవారి కి సారె సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులతో కలిసి పాదయాత్రగా వెళ్లి అమ్మవారికి సారె సమర్పించారు. పెద్ద ఎత్తున భవానీ భక్తులు పాల్గొన్నారు.

# 2.8 కోట్లతో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



ప్రతి వార్డును అభివృద్ధి పరచడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, వార్డ్ కార్పొరేటర్ సారిపల్లి గోవింద తో కలిసి 3వ జోన్ 25 వార్డు పరిధిలోని శాంతిపురం ,మధురానగర్ ,రాజేంద్రనగర్, తదితర ప్రాంతాలలో తారు రోడ్డు, సిసి రోడ్డు ,సీసీ కాలువలు ,సిసి కల్వర్టుల నిర్మాణానికి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు తయారు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా 3 వ జోన్ 25 వ వార్డు లో తారురోడ్లు, కాలువలు, కల్వర్టు ల నిర్మాణానికి జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసేందుకు శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. విశాఖ నగరంలో గల అన్ని వార్డులలో ప్రజలకు అవసరమగు మౌలిక సౌకర్యాలు , రోడ్లు , కాలువలు తదితర అభివృద్ధి పనులకు జీవీఎంసీ ప్రణాళికలను చేపడుతుందని మేయర్ తెలిపారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, వార్డును అభివృద్ధితోపాటు సంక్షేమం లో ముందు ఉంచేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. వార్డు సమస్యలను నిత్యం కార్పొరేటర్ తో చర్చించి ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్ , డాక్టర్ దీపిక, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రంగా గంగవరం- యారాడ రహదారి



**పెదగంట్యాడ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ పరిధిలోని 64 వార్డు గంగవరం నుంచి యారాడ వెళ్లే రహదారిని జీవీఎంసీ అధికారులు రెండు రోజులు పరిశుభ్రం చేశారు. ఈ రహదారికి ఇరువైపులా తుప్పలు బాగా పెరిగిపోయి ఉన్నాయని దాంతో ప్రజలు, పర్యాటకులు, మత్స్యకారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వార్డు కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఆయన తక్షణమే స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి రహదారికిరువైపులా తుప్పలను, ముళ్ళ చెట్లు తొలగించాలని ఆదేశించారు. జీవీఎంసీ సిబ్బంది గత రెండు రోజులుగా రహదారిలో తుప్పలను తొలగించే పనులు మొదలుపెట్టారు. పల్లేటి దేవుడు, పల్లేటి అప్పారావు,వాడ మొదలు పైడి రాజు తదితరులు ఈ సమస్యను 64 వ వార్డు ప్రెసిడెంట్, విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంటు అధికార ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్య కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే ఈ విషయాన్ని గోవింద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికులు డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి, ముసలయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ఒలిశెట్టి బంగారు రాజు చేయగా దేవుడు,రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మెడికవర్ లో అరుదైన శాస్త్ర చికిత్స విజయవంతం



**ఆరిలోవ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** క్రీడా గాయాల చికిత్సలో ఒక కీలక ముందడుగుగా, విశాఖపట్నంలోని మెడికవర్ హాస్పిటల్ దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి అత్యాధునిక ఏసీఎల్ పునర్నిర్మాణ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. సీనియర్ ఆర్థ్రోస్కోపిక్ నిపుణుడు ఆర్థోపెడిక్ సర్జన్ డా. శ్రీధర్ గంగావరపు నేతృత్వంలోని వైద్య బృందం ఈ అరుదైన శస్త్రచికిత్సను పూర్తి చేసింది.గత ఏడాది కాలంగా తీవ్రమైన మోకాలి నొప్పి, కీలు అస్థిరతతో బాధపడుతున్న 23 ఏళ్ల యువ క్రీడాకారుడికి ఈ చికిత్స అందించారు. ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి పూర్తిస్థాయి ఏసీఎల్ చిరిగిపోవడం, మెనిస్కస్ గాయం మరియు కీలు అస్థిరతకు దారితీసే లూజ్ లిగమెంట్స్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. డా. శ్రీధర్ బృందం ప్రత్యేకంగా 'బయో సపోర్ట్ మెటీరియల్' ఉపయోగించింద న్నారు. ఇండియన్ ఆర్థ్రోస్కోపీ సొసైటీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు డా. శ్రీధర్ గంగావరపు, "ఈ ఆధునిక సాంకేతికత క్రీడా గాయాల చికిత్సలో ఒక కొత్త శకానికి నాంది పలికింది అన్నారు.మెడికవర్ సెంటర్ హెడ్ డా. అరుణ్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఈ ఆధునిక శస్త్రచికిత్సను తొలిసారిగా విజయవంతంగా నిర్వహించడం మెడికవర్ వైద్య బృందానికి ఎంతో గర్వకారణమని అభినందించారు. సెంటర్ అధిపతి డా. అరుణ్‌కుమార్, మార్కెటింగ్ హెడ్ శ్రీనివాస్, శస్త్ర చికిత్స చేయించుకున్న వ్యక్తి శ్యామ్ పాల్గొన్నారు.

# పోస్టర్ అవిష్కరణ



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయ శతజయం తి వేడుకలో భాగంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి.పీ. రాజ శేఖర్ శనివారం జియోలాజికల్ మ్యూజియం భూగర్భ సంగ్రహాలయం సందర్శనకు సంబందించిన ప్రత్యేక బ్రోచర్ ను విడుదల చేశారు. నగరంలోని పాఠశాలలు మరియు స్వచ్ఛంద సంస్థల ఎన్.జి.ఓ. ప్రకృతి ప్రేమికుల జియోలాజికల్ మ్యూజియం ను దర్శించే వీలు కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆచార్య జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం, భూగర్భశాస్త్ర విభాగంలో ఉన్న జియోలాజికల్ మ్యూజియం, అరుదైన రాళ్ళు, ఖనిజాలు మరియు జీవశిలల ఫాసిల్స్ అద్భుత సేకరణతో భూగర్భవారసత్వాన్ని ప్రదర్శించేందుకు ఏర్పాటైంది. ఈ మ్యూజియం ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యార్థులు సామాన్య ప్రజల సందర్శనకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రయత్నం, యువ మేధావుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించి, ఆసక్తిని రేకెత్తించడమే కాకుండా, అనుభవజ్ఞానంతో కూడిన అభ్యాసాన్ని అందించడమే లక్ష్యంగా ఏర్పాటైంది అని అన్నారు. ఈ సందర్భంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. రాంబాబు మాట్లాడుతూ అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మరింత పరిగ్యనాన్ని అందుకోవాలని అన్నారు. జియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. సత్యనారాయణ రెడ్డి గారు శాస్త్రీయ విద్యను ప్రోత్సహించేందుకు, సమాజంతో అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని అన్నారు.. పాఠశాలలు మరియు ఎన్.జి.ఓ.లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులను భూగర్భ శాస్త్రం మరియు భూ విజ్ఞాన ప్రపంచానికి పరిచయం చేయాలని వారు సూచించారు. మాజీ రిజిస్ట్రార్ మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ. ఎన్. ధనంజయరావు గారు జియోలాజికల్ మ్యూజియం ప్రాముఖ్యతను వివరించారు. ఈ శతజయంతి ఉత్సవాలు, ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యా ప్రావీణ్యాన్ని మరియు భవిష్యత్ శాస్త్రవేత్తలైన యువతను అభివృద్ధి కి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. వి. ఆర్. రాజు, ప్రొఫెసర్ సునీత మరియు వాతావరణ శాస్త్రం భౌతిక సముద్రశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ సి. ఎన్. నాయుడు పాల్గొన్నారు.

# కాల పరిమితి రద్దు పై హర్షం



**దుంబ్రిగుడ, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఐకెపిలో పనిచేస్తున్న వివోఏ ల మూడేళ్ల కాల పరిమితిని కూటమి ప్రభుత్వం రద్దు చేయడం పట్ల స్థానిక ఆ సంఘం నాయకులు వివో ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు కూటమి నాయకుల ఫోటోలకు వారు పాలభిషేకం చేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి భాస్కర్ రావు, సీనియర్ నాయకులు శ్రీ బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం వివో ఏలకు మూడేళ్ల కాల పరిమితికి సంబంధించిన జీఓ ను అమలు చేసిందన్నారు. దానివల్ల మూడేళ్ల పనిచేసిన వారిని తొలగించే అవకాశం ఉండేది అన్నారు. గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మూడేళ్ల కాల పరిమితులు రద్దు చేస్తానని హామీ ఇచ్చి అమలు చేసిందన్నారు. దీంతో కూటమి ప్రభుత్వానికి వివో ల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మూడేళ్ల కాల పరిమితులను రద్దు చేయాలని ఆందోళన చేపట్టిన తమకు సహకరించిన సిఐటియు తోపాటు ప్రజాసంఘాలు, పలు పార్టీల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# మహాప్రభు మా భూమిలో పడి దౌర్జన్యంగా నిర్వహిస్తున్న రోడ్డు నిలిపివేయండి..

**- రైతు లాలం అప్పలనాయుడు**





**అచ్చుతాపురం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం లాలంకోడూరు పంచాయతీ పరిధిలో చాటమెట్ట రెవెన్యూ సర్వేనెంబర్ 332-1%ఎ 333-1ఎ 333-2 ఈ సర్వే నెంబర్ లో యాభై సంవత్సరాల నుండి లాలం అప్పలకొండ పేరుతో 4సి లో ఉన్న భూమిని సాగురైతు కుమారుడు లాలం అప్పలనాయుడు భూమి మీదగా సర్వీరా కంపెనీ మెయిన్ గేటు ప్రహరీ గోడ పక్క నుండి రైతులు భూములు మీదగా సిరిమాన్ కంపెనీ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని అమలు జేయకుండా APIIC ZM, రాంబిల్లి తహసీల్దార్ మరియు రాంబిల్లి పోలీస్ అధికారులు సహకారం తో కోర్ట్ దిక్కరణ చర్యలకు పాల్పడుతున్నారని లాలం అప్పలనాయుడు వాపోయారు...

శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కోర్ట్ పరిధిలో ఉన్న భూమిలో కి లారీలు, జేసీబీ లతో దౌర్జన్యంగా లాలం అప్పలనాయుడు విల్లింగ్ లేకుండా చట్టబద్ధమైన పరిహారం ఇవ్వకుండా భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘించి సిరిమాన్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తారు రోడ్డు వేయడం దౌర్జన్యంగా తన చట్టభద్ధమైన హక్కులను కాలరాస్తున్నారని ఈ సందర్భంగా లాలం అప్పలనాయుడు పాత్రికేయులకు తెలియపర్చారు.గత వారం, పదిరోజులు రోజులుగా నుండి రైతు అడ్డుకోవడం జరుగుతుంది.స్థానిక నాయకులు, అధికార యంత్రాంగం కంపెనీ యాజమాన్యం కుమ్మక్కై నా కుటుంబాన్ని మోసం చేయాలని ప్రయత్నం చేస్తుందని దయచేసి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, అనకాపల్లి ఆర్డీఓ పరిధిలో చట్ట ప్రకారం అనకాపల్లి -కోడూరు, భూములకు ఇచ్చిన ప్రకారం పరిహారం న్యాయం చేయాలని పాత్రికేయులు ద్వారా లాలం అప్పలనాయుడు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు నేతలు పాల్గొన్నారు.

# కాఫీ కార్మిక సంఘం, హెల్పర్ ల నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లుగా,రాజు, వెంకటగిరి**





**చింతపల్లి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** కాఫీ కార్మిక సంఘం హెల్పర్ ల నూతన కార్యవర్గం ఎన్నిక ఏక గ్రీవం గా జరిగినట్లు సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ తెలిపారు. ఈ మేరకు కాఫీ కార్మిక సంఘం హెల్పర్ ల నూతన కార్య వర్గం శనివారం చింతపల్లి గిరిజన భవన్ లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడు గా కొర్ర రాజు, ప్రధాన కార్యదర్శి గా మోరి వెంకటగిరి లు ఏకగ్రీవం ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఉపాధ్య క్షులుగా, ఎన్ కనక వల్లి, మారి ముత్తు వెంకటేష్, కొర్ర రామారావు, సింహాచలం, సహాయ కార్య దర్శు లుగా, మురళి , నాగేశ్వరరావు, కుడుసామి ఆర్మోగం, కోన నాగేశ్వర రావు, కించె బాబురావు, కోశాధికా రిగా, ఏ .కన్నాదం తో పాటు మరో 12 మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ సంఘానికి జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎల్. సుందర్రావు ఉండనున్నారని ఆయన తెలిపారు.ఈ కమిటీ మూడు సంవత్సరాలు పాటు కొనసాగనున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొర్ర రాజు, మోరి వెంకటగిరి మాట్లాడు తూ కాఫీ, కార్మికులు ,హెల్పర్లు ఎదుర్కొంటు న్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామని అన్నారు., ఇప్పటికే డిమాండ్ లకు సంబంధించిన నోటీసు ను సంబంధిత చింతపల్లి డి ఎం కార్యాలయానికి ఇవ్వడం జరిగిందని,, కాఫీ ఉన్నతాధికారులు (ఎం డి) తక్షణమే స్పందించి, సమస్య లు పరిష్కారానికి ముందు కు రావాలని, అన్నారు.లేనిపక్షం లో సమ్మె చేసేందుకు వెను కాడబోమని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ..



**విశాఖపట్నం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా పార్టీ కార్యాలయంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు గారు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు గారు మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈరోజు ప్రారంభించింది. ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడేందుకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించాలనే కుట్రలను అడ్డుకునేందుకు ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా జోరుగా కొనసాగనుంది. సంతకాల సేకరణలో మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజలు పాల్గొనాలి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల సొత్తు ు వాటి ప్రైవేటీకరణను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోం..

**ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ గారికి సూటిప్రశ్న...**

బీజేపీ నుండి ఆంధ్ర ప్రదేశ్ లో మీరు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది అనేక రాష్ట్రంలో బిజెపి అధికారం ఉంది బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పిందా... మరి ఎందుకు ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పుతున్నారు ఆంధ్రప్రదేశ్ అంటే మీకు అంత చిన్న చూపా... ఆంధ్ర ప్రదేశ్ లో తురకపాలెంలో అతిసార సంభవించింది... కురుపాం లో గిరిజన బాలబాలికల హాస్టల్ లో సుమారు వందమంది ఆడపిల్లలకు ఆరోగ్యం బాగోలేకపోతే సరైన వైద్యం అందించలేక ఇద్దరు బాలికలు మరణించారు అక్కడ సరైన వైద్య సదుపాయం లేక వారిని విశాఖ తీసుకొచ్చి వైద్యం అందిస్తున్నారు. అదే జగన్ గారు పార్వతీపురం విజయనగరం జిల్లాల్లో ప్రారంభించిన మెడికల్ కాలేజీలు మీరు పూర్తి చేస్తే వారికి అక్కడే దగ్గరలో మెరుగైన వైద్యం అందేది కదా అని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,ఎస్.ఇ.సి మెంబర్ పీలా వెంకటలక్ష్మి,వాలంటరీ విభాగం జోనల్ ప్రెసిడెంట్ యం.సునీల్ కుమార్,జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు నీలి రవి,కర్రీ రామారెడ్డి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,బొడ్డేటి కిరణ్,బలిరెడ్డి గోవింద్,కె.సుకుమార్,మాజీ కార్పొరేటర్ దల్లి రామకృష్ణ రెడ్డి, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు రాఘవులు,పి.అప్పారావు మాస్టర్,షేఖ్ బాబ్జి,నీలాపు ఈశ్వరవు,హరిపట్నాయక్,మువ్వల సంతోష్,హరికృష్ణ,బిలాల్,బి.సతీష్,లక్ష్మణ్,బాధ శ్రీను,కొట్యాడ సూర్య,జిల్లా కమిటీ నాయకులు బోగవల్లి గోవింద్,తదితరులు పాల్గొన్నారు.

# అచ్చుతాపురంలో పవన్ సాయి హాస్పిటల్ ప్రారంభించిన

**– ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు రాష్ట్ర రహదారులు కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**



**అచ్చుతాపురం, అక్టోబర్ 11, మేజర్‌లన్యూస్:** అచ్చుతాపురంలో నూతనంగా నిర్మితమైన పవన్ సాయి హాస్పిటల్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి, టెంకాయ సమర్పించి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, "ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా, అన్ని సౌకర్యాలతో కూడిన వైద్య సేవలు స్థానికంగానే అందుకోవాలన్నదే ఈ ఆసుపత్రి ఏర్పాటు వెనుక ఉద్దేశ్యం. ఇది ప్రశంసనీయం," అని పేర్కొన్నారు.




ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, కూటమి మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తకోట గ్రామంలో పలువురు యాదవులు జనసేన పార్టీలో చేరిక



**రావికమతం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** కొత్తకోట గ్రామానికి చెందిన పలువురు యాదవులు చోడవరం నియోజవర్గ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. యాదవ సంఘం నాయకుడు గొంప చంటి ఆధ్వర్యంలో గొంప వెంకటలక్ష్మి , బర్ల బాబుజి, అయితి రాజు , మురుకోటి కోటి మధు , మూరుకోటి పవన్, గొంప నానాజీ , గొలగాని అప్పలరాజు , తురాల సత్యవతి , అయితి మాధవి జనసేన పార్టీలో చేరారు.వీరికి పి వీఎస్ ఎన్ రాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంత వరకు రాజకీయాలకు దూరంగా ఉన్నా పవన్ కళ్యాణ్ నాయకత్వం,, పార్టీ సిద్ధాంతాలతో ఆకర్షితులై పార్టీలోకి వచ్చామన్నారు. , భవిష్యత్తులో యాదవులకి సంబంధించిన రక్షణ అభివృద్ధి సంక్షేమానికి పార్టీ అండగా నిలుస్తుందని ఆకాంక్షించారు , భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు, కొత్తకోట గ్రామ పార్టీ అధ్యక్షులు చింతల కిషోర్, చోడవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి చిన్నబ్బాయి , మండల ప్రధాన కార్యదర్శి లొట్ల శివ, కార్యదర్శి కోన రమణ, పంచాయితీ ఒకటవ వార్డు నెంబర్ సీత గిరి, సీనియర్ నాయకులు పాశపు నగేష్ ,కలం వాసు , బలిజి చిరంజీవి , కలం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సీఎం రమేష్ ను కలిసిన బీల స్రవంతి



**మునగపాక, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ కార్యాలయం లో ఇటీవలే నూతనంగా నియమించిన ఆంధ్రప్రదేశ్ లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ గా మునగపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బీలా స్రవంతి శనివారం మర్యాదపూర్వకంగా ఎంపీ సీఎం రమేష్ ని,అనకాపల్లి టీడీపీ ఇన్చార్జ్,స్టేట్ అర్బన్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ ని,అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు,హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ని,గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర ని,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అడారి ఆనంద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు, కూటమి ప్రభుత్వంలో కార్యకర్తలకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు లభించింది అంటే అది ఒక కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని అన్నారు,అనంతరం బీలా స్రవంతి, లక్ష్మణరావు దంపతలను తెలుగుదేశం పార్టీ లో ఎన్నో ఏళ్ల నుండి పార్టీ కి కృషి చేసినందుకు కూటమి ప్రభుత్వం లో శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ గా నియమించినందుకు అభినందించి సత్కరించారు

# నేడు కాశీపురంలో ఉచిత వైద్య శిబిరం

దేవరాపల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్ : మండలంలో కాశీపురం గ్రామంలో లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఎన్ ఆర్ ఐ హాస్పిటల్, బి.ఆర్.డి.ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో లోటస్ స్కూల్ ప్రిన్సిపాల్ పాపారావు , ఆదర్శ వినియోగదారుల సంఘం అధ్యక్షులు బి. ఎస్ త్రినాధ రాజు సామాజిక వేత్త ఆదిరెడ్డి చిన కన్నబాబు, కొటాన రాంబాబు మాస్టర్ ప్రోత్సాహంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని,బి ఆర్ డి ఎస్ చైర్మన్ రాపేటి రామకొండలరావు మాస్టారు తెలిపారు .ఈ ఉచిత వైద్య శిబిరంలో కళ్ళు, గుండె. మూత్ర పిండాలు, కిడ్నీ, గైనకాలజీ,,మూల వ్యాధులు, హెర్నియా కు సంబందించిన వ్యాధులు పరీక్షలు నిర్ధారణ చేసి ఉచితంగా ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ లో ఆపరేషన్ లు చేయబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఫ్రెష్ బస్ బెంగళూరు–చెన్నై మార్గానికి విస్తరణ

**– బస్సు ప్రయాణంలో భారతదేశపు తొలి మనీ-బ్యాక్ గ్యారంటీ "ది ఫ్రెష్ ప్రామిస్" ప్రారంభం**

**విశాఖపట్నం, అక్టోబర్ 11, మేజర్‌లన్యూస్:** భారతదేశంలో అగ్రగామి ఆల్–ఎలక్ట్రిక్ ఇంటర్‌సిటీ బస్ బ్రాండ్ అయిన ఫ్రెష్ బస్ ఇవాళ, బెంగళూరు–చెన్నై కారిడార్‌లోకి తమ సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మార్గంలో స్లీపర్, సీటర్ బస్సులను ప్రారంభించింది. ఒక నగరం నుంచి మరొక నగర ప్రయాణాన్ని విద్యుదీకరించే తమ లక్ష్యంలో ఇది మరో ముఖ్య ఘట్టమని సంస్థ తెలిపింది. ఈ నెట్‌వర్క్ విస్తరణతో పాటు, సంస్థ "ది ఫ్రెష్ ప్రామిస్" అనే కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. ఈ సరికొత్త హామీ, ప్రయాణికులే ముందు అనే ఫ్రెష్ బస్ విధానాన్ని తిరిగి ధృవీకరిస్తుంది. దీని ద్వారా, ప్రయాణికులకు ప్రయాణం ఆలస్యం లేదా ప్రయాణం రద్దు వంటి ఊహించని సేవలకు అంతరాయం కలిగినప్పుడు, వారు ఎటువంటి మాన్యువల్ అనుసరణలు లేదా మద్దతు అభ్యర్థనలు లేకుండానే, ముందస్తు పరిహారం (proactive compensation) పొందేలా నిర్ధారిస్తుంది. "ది ఫ్రెష్ ప్రామిస్" అనేది పరిశ్రమలోనే మొట్టమొదటి వినూత్న కార్యక్రమం. దీని ద్వారా, తిరిగి చెల్లింపులు (refunds) లేదా తదుపరి చర్యల (follow-ups) కోసం కస్టమర్లు సపోర్ట్ స్పెషలిస్ట్‌ను సంప్రదించాల్సిన అవసరం పూర్తిగా తొలగిపోతుంది. ఇది సురక్షితమైన, పూర్తిగా ఆటోమేటెడ్ చెల్లింపు (payout) వ్యవస్థపై నిర్మితమైంది. ఈ కార్యక్రమం వలన, ప్రభావితమైన ప్రయాణికులకు వెంటనే సమాచారం అందుతుంది. వారికి చెల్లించాల్సిన పరిహారం 24 గంటలలోపు వారి ఖాతాలో నేరుగా జమ అవుతుంది. ఈ రెండు నూతన ప్రారంభోత్సవాల సందర్భంగా (బెంగళూరు–చెన్నై విస్తరణ, 'ది ఫ్రెష్ ప్రామిస్') ఫ్రెష్ బస్ ఫౌండర్, సీఈఓ సుధాకర్ చిర్రా మాట్లాడుతూ – "మా సేవలను బెంగళూరు–చెన్నై మార్గానికి విస్తరించడం, 'ది ఫ్రెష్ ప్రామిస్'ను ప్రవేశపెట్టడం ద్వారా, భారతదేశంలో ఇంటర్‌సిటీ ప్రయాణీకులు ఆశించే ప్రమాణాలకు మేము ఒక కొత్త మైలురాయిని నిర్దేశిస్తున్నాము.

# గుడివాడ గురునాధరావు చిత్రపటానికి పూలమాల వేసిన చిక్కాల రామారావు



**పాయకరావుపేట, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గుడివాడ గురునాధరావు 70వ జయంతి సందర్భంగా వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ,చేపల ప్రసాద్,గేదెల తాతబాబు,మైలి రాంబాబు, చేపల నాగేశ్వరావు,బొంది గోపి,చేపల చిన్న శివ,గోపి,చిక్కాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పశు సంపద వృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**– వాలాబు సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి**



**దేవరాపల్లి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** పశు సంపద వృద్ధికి పాడి రైతులను ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాన్ని తీసుకుని, రాష్ట్రంలో మినీ గోకులం షెడ్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందదాయకమని వాలాబు సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక విలేఖర్లతో ఆమె మాట్లాడుతూ మండలంలో 27 పంచాయితీలలో నాడు వైసీపీ పాలనలో వాలాబు పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పంచాయతీలో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. గిరిజన గ్రామాలలో పాడి సంపదకు కొదవలేదని, రాష్ట్ర ప్రభుత్వం గోకులం షెడ్లు మంజూరు చేసిన విషయం గిరిజన గ్రామాలలో ప్రజలకు తెలియడంతో కూటమి ప్రభుత్వం గోకులం షెడ్ లు మంజూరు చేసిందన్నారు. పంచాయతీ కార్యాలయం చుట్టూ గిరిజనులు ప్రదర్శన చేసిన ఒక్క గోకులం షెడ్డు కూడా గిరిజన పంచాయితీకి మంజూరు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో 78 గోకులం షెడ్లు మంజూరయ్యాయని అధికారులు గణాంకాల్లో బాగానే వెల్లడించారు. కానీ మా గిరిజన పంచాయితీ అన్న చిన్న చూపుతో ఒక్క షెడ్డు కూడా మాకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. అప్పుడు ఆ పాలనలో అభివృద్ధికి నోచుకోక అలా అభాగ్యులమయ్యామని, నేడు కూటమి పాలనలో కూడా మా గిరిజన పంచాయితీ పరిస్థితి అగమ్యగోచరంగానే ఉందని చెప్పక తప్పదన్నారు. ఇప్పటికైనా మా గిరిజన పంచాయతీని దృష్టిలో పెట్టుకుని, మా గిరిజనులకు కూడా గోకులం షెడ్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని, అధికారులకు, కూటమి నాయకులకు ఈ సందర్భంగా విన్నవించుకున్నారు.